www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 206 మంగళవారం, ఏప్రిల్ 21, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# కల్వకుంట్ల కుటుంబానికి కాలం చెల్లింది

## - వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా దక్కదు

- వచ్చే ఎన్నికల్లో రా...తేల్చుకుందాం
- కాళేశ్వరంలో లక్షకోట్లు మింగారు
- రైతు సంక్షేమం కాంగ్రెస్ విధానం
- రెండోవిడత రైతు భరోసా నిధులను విడుదల
- 2034 వరకు మళ్లీ కాంగ్రెస్‌దే అధికారం
- 2029లో నువ్వో.. నేనో తేల్చుకుందాం
- మహేశ్ గౌడ్, నా జోడీతో మళ్లీ అధికారం దక్కించుకుంటాం
- నస్తూర్‌పల్లిలో బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్ 20** తెలంగాణ రాజకీయాల్లో మాటల యుద్ధం ముదిరి పాకాన పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన విమర్శలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి వస్తానని భ్రమపడుతున్నారని, కానీ తెలంగాణలో ఆ కుటుంబం శకం శాశ్వతంగా ముగిసిపోయిందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అవినీతి, అరాచక పాలనను ప్రజలు మర్చిపోలేదని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఎలాగైతే తిరస్కరించారో, 2029 ఎన్నికల్లోనూ అదే ఫలితం పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. పెద్ద ప్రాజెక్టులు కట్టి రైతులకు నీరిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చే చట్టాన్ని తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం పాల్గొన్నారు. సభావేదిక పైనుంచి రెండోవిడత రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన తొలిపార్టీ కాంగ్రెస్ అని అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఏడాదిలోపే చేసి చూపించాం. 25.35 లక్షల మంది రైతుల ఖాతాల్లో రుణమాఫీ కింద రూ.22 వేల కోట్లు వేశాం. గత విడతలో రైతుభరోసా కింద 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు వేశాం. ఇవాళ రెండో విడతగా రూ.5,700 కోట్లకుపైగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. మిగతా రూ.3,300 మిగతా2లో...

# మేం అధికారంలోకి రాగానే.. హైడ్రాను పీకి చెరువులో పడేస్తాం..

- తెలంగాణ పునర్నిర్మాణానికి మరో యజ్ఞం
- రెండేండ్లలో అన్ని రంగాల్లో అధ్వానం
- బీఆర్ఎస్‌లో చేరిన జీవన్‌రెడ్డి
- పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియామకం
- జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభ నుంచే యుద్ధం : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**జగిత్యాల,ఏప్రిల్ 20 :** గ్రామ పంచాయతీలను నాశనం పట్టించారని.. మున్సి పాలిటీలను మురికి కూపం పట్టించారని కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. మరి ఏం సక్కగుందని ప్రశ్నిం చారు. అందుకే కాంగ్రెస్ పోవాలి.. బీఆర్ఎస్ రావాలి అని జీవన్ రెడ్డి వంటి సీనియర్ నాయ కులు అంటున్నారని తెలిపారు. వాళ్ల నోటి నుంచి వట్టిగానే ఆ మాట వస్తదా.. బాధ్యత లేకుండానే వస్తదా అని ప్రశ్నించారు. ఏం చూసినా సక్కగా లేకపోతే.. పొద్దున లేస్తే దోపిడి తప్ప ఇంకోటి లేకపోతే ఎందుకు ఈ పరిస్థితి వస్తుందని అడిగారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నాశనం.. ఉద్యోగస్తులు ఆగం.. రిటైర్డ్ ఉద్యోగస్తులు ఆగం.. విద్యార్థుల జీవితం ఆగం.. ఆటో కార్మికుల జీవితాలు ఆగం.. ఎవరు సక్కగు న్నరు అని కేసీఆర్ అడిగారు. సంతృప్తిగా ఎవరు న్నారని అన్నారు. ఈ అందానికి బోడి ముండ హైడ్రాను తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో హైడ్రా ఉందని.. నిజామాబాద్‌కు నిడ్రా తీసుకొస్తామని పీసీసీ ప్రెసిడెంట్ ఒకరు చెబుతున్నారని మండిపడ్డారు.

మిగతా2లో...



## 'హర్మూజ్'లో భారత నౌకలకు ఇండియన్ నేవీ అడ్వయిజరీ



**ఇరాన్,ఏప్రిల్ 20 :**హర్మూజ్ జలసంధిలో భారత జెండాతో ప్రయాణిస్తున్న రెండు నౌకలపై ఇరాన్ బలగాలు ఇటీవల కాల్పులు జరిపాయి. ఈ నేపథ్యంలో భారత జెండా కలిగిన నౌకలకు మన నౌకాదళం అడ్వయిజరీ జారీ చేసిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

మిగతా2లో...

# ప్రజలకు సేవచేయడమే బాబు తపన

- కొడుకు అయినందుకు గర్విస్తున్నా...
- ఎక్స్ వేదికగా లోకేశ్ వెల్లడి
- టిడిపి కార్యాలయంలో ఘనంగా వేడుకలు



**అమరావతి,ఏప్రిల్ 20 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆయన కుమారుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం తన ఎక్స్ ఖాతాలో ఎమోషనల్ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి మిగతా2లో...

# కాళేశ్వరం పేరుతో కెసిఆర్ భారీ అవినీతి

- కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఏమైంది?
- కేంద్రానికి సీఎం రేవంత్‌రెడ్డి సూటిప్రశ్న
- సీబీఐ విచారణకు ఆదేశించకపోతే ఆందోళన ప్రారంభిస్తాం
- ఆ భయంతోనే ఢిల్లీకి హరీశ్‌రావు పరుగు
- బ్యారేజీల పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నాం
- ప్రాణహిత-చేవేళ్ల పూర్తిచేస్తాం
- మేడిగడ్డ బ్యారేజీని సందర్శించిన సీఎం..అధికారులతో సమీక్ష



**కాళేశ్వరం,ఏప్రిల్ 20 :** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణకు రాష్ట్ర శాసనసభ తీర్మానం చేసి పంపినా, కేంద్రప్రభుత్వం స్పందించడంలేదని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రం తక్షణం సీబీఐ విచారణకు ఆదేశించకపోతే కాళేశ్వరం నుంచే ఆందోళన ప్రారంభి స్తామని హెచ్చరిం చారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మేడిగడ్డ బ్యారేజిని ఆయన సందర్శించారు. అంతకుముందు కాళేశ్వరం దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహిం చారు. రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మేడిగడ్డ బ్యారేజిను సందర్శించిన నేపథ్యంలో నేషనల్ డ్యాం సేఫ్టీ ఏజెన్సీ, తదితర కేంద్ర ఏజెన్సీ ప్రతినిధుల సమక్షంలో ప్రాజెక్టులో మిగతా2లో...



# దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

- అధ్యక్షుడు లీజె మ్యూంగ్‌తో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 20 :**భారత్, దక్షిణ కొరియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చారు. ఇరు దేశాల మధ్య సోమవారం పలు ఒప్పందాలు కుదిరాయి. అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో మిగతా2లో...




## కావాలనే రేవంత్ సభకు పోటీ

### - జగిత్యాల సభపై మండిపడ్డ పిసిసి చీఫ్

## తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు




# జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

## - బస్సు బోల్తాపడి 15మంది మృతి



**శ్రీనగర్,ఏప్రిల్ 20 :** జమ్మూ కాశ్మీర్ కాగోర్ట్ సమీపంలోని రామ్‌నగర్- ఉదంపూర్ జాతీయ రహదారిపై బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను

మిగతా2లో...

## సిఎం రేవంత్‌తో నార్వే బృందం భేటీ

తెలంగాణ అభివృద్ధి, పెటటుబడులు తదితర పలు అంశాలు ప్రస్తావన 2లో

# కాళేశ్వరం పేరుతో కెసిఆర్ భారీ అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన లోపాలను సాంకేతికంగా విశ్లేషించారు. ఈ సందర్భంగా అంబటిపల్లిలోని ఎల్‌అండ్‌టీ గెస్ట్ హౌజ్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లా డారు. కాళేశ్వరం అవినీతిపై ప్రధాన నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్‌షా బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంగా మారిందని అనేక మార్లు మాట్లాడారని గుర్తుచేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాళేశ్వరం అవినీతిపై మాట్లాడుతూ విచారణ బాధ్యతల్ని సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో కేసీఆర్, హరీశ్‌రావులను జైల్లో పెడతామని ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఈ క్రమంలో కాళేశ్వరం అవినీతిపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన 624 పేజీల నివేదికను శాసనసభ పూర్తిస్థాయిలో చర్చించి, సీబీఐ విచారణకు లేఖ రాసిందని తెలిపారు. ఆ లేఖ రాసి 9 నెలలు గడిచినా, ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించలేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు కాళేశ్వరం అవినీతిపై జడ్జిమెంట్ రిజర్వు చేసి, ఈ నెల 22వ తేదీన తీర్పు ఇవ్వనుందనీ, దానితో హడావిడిగా హరీశ్‌రావు, వినోద్‌కుమార్ ఢిల్లీకి పరిగెత్తారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సీబీఐ విచారణ చేపట్టకుంటే ఆందోళనకు దిగుతామని కేంద్రానికి లేఖ పంపిన నేపథ్యంలో, కేంద్రప్రభుత్వం ఎక్కడ విచారణకు ఆదేశిస్తుందోననే భయంతోనే హరీశ్‌రావు ఢిల్లీకి వెళ్లారని వివరించారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులను అడ్డుపెట్టుకుని విచారణ నుంచి తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ నేతలతో కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి ఎన్నిసార్లు లేఖలు రాసినా, సీబీఐ విచారణపై స్పందించట్లేదన్నారు. గోదావరి జలాలను తెలంగాణ జిల్లాలకు తీసుకొచ్చి సస్యశ్యామలం చేసేందుకు 1975లో ఆనాటి సీఎం జలగం వెంగళరావు, నాటి మహారాష్ట్ర సీఎం ఎస్‌బీ చౌహాన్‌లతో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రాణహిత చెవేళ్ల ప్రాజెక్టును రూ.35,800 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించారని గుర్తుచేశారు. రూ.11,750 కోట్లు ఖర్చు చేశాక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందనీ, ఆ తర్వాత ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ ఊరు, పేరు మార్చి అంచనా వ్యయాలను పెంచి తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును కాళేశ్వరం వద్దకు తీసుకొచ్చారని చెప్పారు. ఈ క్రమంలో అతి తెలివి తేటలకు పోయి బీఆర్‌ఎస్ నేతలు సమీపంలోనే బహిరంగసభ ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. జీవన్‌రెడ్డి చేరిండు... జీవన్‌టోన్ దొరికిందనీ, కండలు పెరుగుతా యని భావించిన బీఆర్‌ఎస్ నేతలు ఆకస్మికంగా ఢిల్లీకి ఎందుకు పరుగులు పెట్టారని ప్రశ్నిం చారు. బీజేపీ నేతల కాళ్లు మొక్కి విచారణ నుంచి తప్పించుకోవడానికే హరీశ్‌రావు ఢిల్లీకి పోయారని ఎద్దేవా చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద బీఆర్‌ఎస్ ఆపిన ప్రాజెక్టును పూర్తిచేసి ప్రాణహిత నుంచి చేవేళ్లకు గోదావరి జలాలను తీసుకొస్తామన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును హరీశ్‌రావు నిక్కరు తొడుక్కోక ముందే కాంగ్రెస్ ప్రారంభిం చిందన్నారు. సమావేశంలో నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఐటీ పరిశ్రమశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ తదితరులు పాల్గొన్నారు. **కాళేశ్వర క్షేత్ర పునర్నిర్మాణం..** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానాన్ని అత్యద్భుత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేసింది. సోమవారం క్షేత్ర పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రూ.198 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఆలయ పునరాభివృద్ధి పనులకు, అలాగే రూ.3.70 కోట్లతో నిర్మించనున్న నూతన బస్టాండ్ భవనానికి భూమిపూజ చేసి శిలాఫలకాలను

# కల్వకుంట్ల కుటుంబానికి కాలం చెల్లింది

(మొదటి పేజీ తరువాయి)

కోట్లు వచ్చే నెలలో రైతుల ఖాతాల్లో వేస్తాం. రాష్ట్రంలో 3.5 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం. పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన గతంలో ఎవరికైనా వచ్చిందా? అన్నారు. గతంలో వైఎస్‌ఆర్–డి.శ్రీనివాస్ జోడీ కాంగ్రెస్‌ను వరుసగా ఎలా గెలిపించిందో, ఇప్పుడు తాను, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కలిసి రెండోసారి కాంగ్రెస్‌ను విజయతీరాలకు చేరుస్తామని ఆయన శపథం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే సుప్రీం అని, వారిచ్చిన తీర్పును గౌరవించకుండా కేసీఆర్ ఇంకా అహంకారంతో మాట్లాడటం ఆయన భ్రమలకు నిదర్శనమని రేవంత్ మండిపడ్డారు. కేసీఆర్ వ్యాఖ్యలు 'చిల్లర మాటలు' అంటూ కొట్టిపారేసిన సీఎం, రాష్ట్ర ప్రజలు కల్వకుంట్ల కుటుంబాన్ని ఎప్పటికీ క్షమించరని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే తమను మళ్లీ గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీకి కాలం చెల్లిందని, ఇకపై తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ హవా మాత్రమే కొనసాగుతుందని రేవంత్ రెడ్డి కార్యకర్తల సాక్షిగా ప్రకటించారు. విపక్షాల విమర్శలకు తాము చేసే అభివృద్ధే సమాధానం చెబుతుందని, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. రైతు భరోసా రెండో విడత నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. 40 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇస్తున్నామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమం.. కాంగ్రెస్ నినాదమే కాదు, విధానమని ఉద్ఘాటించారు. పంటలకు గిట్టుబాటు ధర తీసుకొచ్చిందే కాంగ్రెస్ అని వ్యాఖ్యానించారు. వరికి రూ.500 బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని నొక్కిచెప్పారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా కూడా ఊడగొడతామని హెచ్చరించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు ముంచారని ఆగ్రహించారు. కేసీఆర్‌కు ఉరి వేసినా తప్పులేదని హెచ్చరించారు. వరుస ఎన్నికల విజయంతో ఆయనకు ఘోరీ కట్టామని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో తేల్చుకుందాం.. దమ్ముంటే రావాలని సవాల్ విసిరారు. ప్రజాపాలనో.. పాపాల భైరవుడో తేల్చుకుందామని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్‌ఎస్ ఘోరీపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2034 వరకు కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తల సాక్షిగా ఇదే తన సవాల్ అని పేర్కొన్నారు. ప్రజాపాలన ఎందుకు పోవాలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నందుకు ప్రజాపాలన పోవాలా? అని నిలదీశారు. కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ హయాంలో రూ.20 లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ 20 వేల ఇళ్లు కూడా ఎందుకు కట్టలేదని నిలదీశారు. 4.5 లక్షల ఇళ్లు ఇచ్చినందుకు ప్రజాపాలన పోవాలా? అని ప్రశ్నించారు. జీవన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వనందుకు ప్రజాపాలన పోవాలా? అని నిలదీశారు. ప్రజాపాలన పోవాలి.. పాపాల భైరవుడు రావాలని జీవన్‌రెడ్డి అంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజలు గడీల పాలన పోవాలనే కాంగ్రెస్ పాలన తెచ్చుకున్నారని ప్రస్తావించారు. జీవన్‌రెడ్డి మాజీ సీఎం ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి నాదెండ్లతో జతకట్టారని విమర్శించారు. జగిత్యాల కాంగ్రెస్ కార్యకర్తలు జీవన్‌రెడ్డిని పల్లకీపై మోశారని ప్రస్తావించారు. తమ ప్రభుత్వం గడీలకు ఊడిగం చేయాలా? అని ప్రశ్నించారు. గతంలో ఆడబిడ్డలు బతుకమ్మ చీరలు కట్టి పండుగ చేసుకున్నారా? అని నిలదీశారు. కేసీఆర్ హయాంలో పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని ఎప్పుడైనా ఆలోచించారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. వాస్తు బాగా లేదని బాగున్న సచివాలయం కూల్చి కొత్తగా కట్టుకున్నారు. బిడ్డ, కొడుకు, తండ్రి ఇలా తలో ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలనే ఆలోచన ఏనాడైనా వచ్చిందా? పేదలు.. దొరల గడీల ముందు ఊడిగం చేస్తూ అలాగే ఉండాలని భావించారు. పేదలు కట్టుకోవడానికి పనికిరాని బతుకమ్మ చీరలు పంచారు. వేములవాడకు రూ.100 కోట్లు ఇస్తానని ప్రకటించి.. పదేళ్లలో ఒక్క రూపాయి ఇవ్వలేదు. కేసీఆర్.. నీ ప్రతిపక్ష హోదా ఊడగొట్టకపోతే నా పేరు మార్చుకుంటా. కార్యకర్తల సాక్షిగా ఇదే నా సవాల్. 2029లో నువ్వో.. నేనో తేల్చుకుందాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు

**● ప్రజల ఆశలపై మట్టి కొట్టారు ● అవినీతి అక్రమాలతో నట్టేట ముంచారు ● హరీష్ రావు విమర్శలపై మండిపడ్డ మంత్రి తుమ్మల**

**ఖమ్మం,ఏప్రిల్ 20 :** గత పది సంవత్సరాలు ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలపై మట్టి కొట్టి మన్ను పోశారని బిఆర్‌ఎస్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. రాజకీయ పార్టీలను మోసం చేసి, ప్రజలను వంచించి, వ్యవస్థలను దోచుకున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీల విలువలను కాదని, పూర్వీకుల మాట పక్కన పెట్టి అహంకారంతో, దౌర్జన్యంతో పాలన చేశారని మంత్రి అన్నారు. ఒక్కొక్కరిపై వందల కేసులు పెట్టి, కబ్జా కోరులు కబ్జా చేసిన స్థలంలో మీటింగ్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. బీఆర్‌ఎస్‌లో కాలేశ్వరరావు అనే హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారం లో ఉందని, ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో మాజీ మంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. టీఆర్‌ఎస్‌లో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాలతో ఆయన మానసిక స్థితి సరిగా లేదన్నారు. హరీశ్ రావు మానసిక వేదనతో బాధపడుతున్నారని, అది దౌర్భాగ్యమో లేక మరేదైనా కావచ్చని మంత్రి అన్నారు. ఆయనకు ఒక్కటే పని.. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదవి పోయిన బాధలో, అస్తిత్వంతో టీఆర్‌ఎస్ నాయకులు ఇతర పార్టీలను విమర్శిస్తున్నారని తుమ్మల తెలిపారు. 'మీ అహంకారంతో రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు. మీరు, మీ కుటుంబం, మీ తాబేదారులు రాష్ట్రాన్ని దోచుకున్నారు' అని ఆరోపించారు. ప్రజలు అధికారానికి దూరం పెట్టినా బీఆర్‌ఎస్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. సీతారామ సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు బీఆర్‌ఎస్ లేదన్నారు. 'సీతారామ నా రాజకీయ ఆకాంక్ష.. నా జీవిత లక్ష్యం' అని స్పష్టం చేశారు. పూజ్యులు రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం పేరుతో పనులు చేపట్టారని.. ఆయన మరణానంతరం ఆగిపోయిందని చెప్పారు. కేంద్రం, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రూ.8 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉండాలంటే కాదని.. గోదావరినే రిజర్వాయర్‌గా చూపించారని ఆయన అన్నారు. బీఆర్‌ఎస్ చేపట్టిన ప్రాజెక్ట్ డిజైన్ లోపభూయిష్టంతో, కమీషన్ల కోసం అవసరమైన పనులు మాత్రమే చేపట్టారని మంత్రి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వంద కోట్లతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లో నింపామన్నారు. సత్తుపల్లి టన్నెల్‌కు రేవంత్ రెడ్డి రూ.1500 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కనీసం హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా బీఆర్‌ఎస్ పూర్తి చేయలేకపోయిందని.. వారి నిర్వాకంతో జూలూరుపాడు టన్నెల్‌కు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురావాల్సి వస్తోందని చెప్పారు. ఎన్నికల ముందు వందల పనులకు శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో ఆ పనులన్నీ పూర్తి చేయిస్తున్నారని వివరించారు. హరీశ్ హెల్త్ మినిస్టర్‌గా తన పోర్ట్‌ఫోలియోలో సీఎం రిలీఫ్ ఫండ్ దండుకున్నారని, చివరకు దళిత బంధు కూడా దోచుకున్నారని ఆరోపించారు.

# సిఎం రేవంత్‌తో నార్వే బృందం భేటీ



**హైదరాబాద్,ఏప్రిల్ 20:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నార్వే రాయబారి హెచ్.ఈ. మే-ఎలిన్ స్టెనర్ ప్రతినిధి బృందం కలిసింది. జూబ్లీ హిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలపింది. తెలంగాణ అభివృద్ధి, పెటుబడులు తదితర పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

# దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

ఇది కీలక ముందడుగు అని అన్నారు. భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలు కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకుండా టెక్నాలజీ, రక్షణ, షిప్ బిల్డింగ్, ఎనర్జీ వంటి విభిన్న రంగాల్లో విస్తరిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. చిప్స్ నుంచి షిప్స్ వరకు, ట్యాలెంట్ నుంచి టెక్నాలజీ వరకు, ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి ఎనర్జీ వరకు.. ఇలా వివిధ రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సుమారు 27 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని తెలిపారు. పలు కీలక ఒప్పందాలు కూడా కుదిరాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగం, టెక్నాలజీ, ఎనర్జీ, క్రిటికల్ మిన రల్స్ వంటి రంగాల్లో పరస్పరం సహకరించుకునేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. అలాగే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని మోదీ తెలిపారు.

# 'హర్మూజ్'లో భారత నౌకలకు ఇండియన్ నేవీ అడ్వయిజరీ

(మొదటి పేజీ తరువాయి)

లారక్ ఐలాండ్‌కు దూరంగా ఉండాలని, తమ నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాతే హర్మూజ్‌లో ప్రయాణించాలని నేవీ పేర్కొన్నది. ఆ జలసంధిని దాటేందుకు వేచి ఉన్న నౌకల భద్రతను నిర్ధారించేందుకే ఈ సూచనలని తెలిపింది. లారక్ ద్వీపం హర్మూజ్‌కు సమీపంలో ఉంటుందని చెప్పింది. యుద్ధం ప్రారంభమైన దగ్గరి నుంచి 11 నౌకలు ఈ జలమార్గాన్ని దాటాయి. ఈ జలసంధిని దాటిన చివరి ట్యాంకర్ దేశ్ గరిమ. అదేరోజు జగ్ అర్ణవ్, సన్మార్ హెరాల్డ్ ఈ మార్గంలో ప్రయాణిస్తుండగా.. ఇరాన్ బలగాలు కాల్పులు జరిపాయి. ఈ ఘటనను విదేశాంగశాఖ ఖండించిన సంగతి తెలిసిందే. భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీని పిలిపించి ఈ ఘటనపై నిరసనను తెలియజేసింది. గతంలో తమ దేశానికి బయల్దేరిన అనేక నౌకల సురక్షిత ప్రయాణానికి ఇరాన్ సహకరించిందని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

# ప్రజలకు సేవచేయడమే బాబు తపన

(మొదటి పేజీ తరువాయి)

పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన స్ఫూర్తిదాయకమైన నాయకుడు. ఆయనను 'నాన్న' అని పిలిచే అదృష్టం నాకు ఉందని అన్నారు. ఏళ్లు గడిచే కొద్దీ ప్రజాసేవపై చంద్రబాబు తపన మరింత బలపడుతోంది. అనుభవం, దూరదృష్టితో ముందుండి నడిపిస్తున్న తీరు ఆదర్శప్రాయం. కష్టసమయంలో పట్టుదల, ప్రజల పట్ల అంకితభావం మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. చంద్రబాబు ఎల్లప్పుడు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా' అని లోకేశ్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. కేక్ కటింగ్, అన్నదానం, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా కూడా సీఎంకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టీడీపీ శ్రేణులు వివిధ సేవా కార్యక్రమాలు, సంబరాలతో చంద్రబాబు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య, టీడీ జనార్ధన్ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం పుట్టినరోజు వేడుకల్లో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు 76 కేజీల కేక్ కట్ చేశారు. సీఎం చంద్రబాబుకు బర్త్‌డే విషెస్ తెలియజేస్తూ రెండు ప్రత్యేక పాటలను ఆవిష్కరించారు.

# మేం అధికారంలోకి రాగానే.. హైడ్రాను పీకి చెరువులో పడేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

రేపు జగిత్యాలకు జిడ్రా అంటాడని సెటైర్ వేశారు. మీకేం కావాలి.. పేదోళ్ల కొంపలు కూల్చడమేనా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో మూడున్నర లక్షల మందికి ఎక్కడ ఉంటే అక్కడే పట్టాలిచ్చామని కేసీఆర్ గుర్తుచేశారు. కానీ ఇవాళ ఏం కూలగొడుతున్నారని మండిపడ్డారు. పిల్లలను పుస్తకాలు కూడా తీసుకోనివ్వరా.. అంత ఎగిర్తమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ వచ్చేది ఖాయమని తెలిపారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజుల్లోనే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తామని హామీ ఇచ్చారు. మొదటి సంతకంతోనే హైడ్రాను తీసి చెరువులో పడేస్తామని తెలిపారు. బీఆర్‌ఎస్ హయాంలో 46వేల చెరువులు మంచిగా చేశామని.. కానీ ఒక్క గుడిసె కూడా కూలగొట్టలేదని స్పష్టం చేశారు. మూసీ అని గరీబోళ్లను ఏడిపిస్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. పొద్దున లేస్తే నిద్రపోకుండా, వారి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 వేల ఇళ్లు కూలగొడతామని అంటున్నారని.. అది ధర్మమేనా అని ప్రశ్నించారు. మూసీని మంచిగ చేయాల్సిందేనని.. కానీ ఇళ్లు కూలగొట్టుడు ఎందుకని నిలదీశారు. భూములు కబ్జా పెట్టే రియల్ ఎస్టేట్ దందా తప్ప అందులో ఏమీ లేదని అన్నారు. ఈజీగా చేయగలిగిన దాన్ని నాశనం పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఏది చూసినా కూడా ఒకరకమైన దోపిడీ, ఒకరకమైన గుండాగిరి, అరాచకంతో ముందుకెళ్తున్నారే తప్ప.. ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి ఒక్క స్కీమ్ కూడా తీసుకురాలేదనిమండిపడ్డారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను పండబెట్టింద్రని.. ఏం రోగమని కేసీఆర్ ప్రశ్నించారు.

## జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం వారిని ఉదంపూర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకోగానే జిల్లా ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగం కారణంగా బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రత్యక్ష సాక్ష్యులు వెల్లడించారు. సోమవారం రామ్‌నగర్ నుంచి ఉదంపూర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాద ఘటనపై ఉదంపూర్ జిల్లా ఉన్నతాధికారులతో స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. ఈ ప్రమాదంపై ఆయన ఆరా తీశారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం కోసం ఎయిర్ అంబులెన్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. మరోవైపు జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు సాధ్యమైన మేరకు అన్ని సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.

# కావాలనే రేవంత్ సభకు పోటీ

**హైదరాబాద్,ఏప్రిల్ 20 :** సీఎం రేవంత్ రెడ్డి రైతుసభకు పోటీగా కేసీఆర్ సభ పెట్టారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు.రేవంత్ సభ 20 రోజుల ముందే ఫిక్స్ అయిందని గుర్తు చేశారు. కేసీఆర్‌కి మాది కౌంటర్ ప్రోగ్రాం కాదని కుండబద్దలు కొట్టారు. ఆశల పల్లకిలో ఊరేగించడం బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి అలవాటేనంటూ వ్యంగ్యంగా అన్నారు. జీవన్ రెడ్డికి కేసీఆర్ ఏం ఆశలు చూపించారో అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ అనే పులి ఫాం హౌస్‌కే పరిమితమైందని విమర్శించారు. పులి తిన్న ఆవుల గురించి బయటపెడతామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేసీఆర్‌ను దగ్గర నుంచి చూస్తేనే జీవన్ రెడ్డికి ఆయన కథేమిటనేది అర్థమవుతుందన్నారు. జీవన్ రెడ్డి చేస్తున్న విమర్శలు ఆయన ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసినప్పుడు కనిపించ లేదా? అని ఆయన్ని సూటిగా ప్రశ్నించారు. మేడిగడ్డలో కేసీఆర్ చేసిన మోసాలపై జీవన్ రెడ్డే తమకు పాఠాలు చెప్పారని ఈ సందర్భంగా టీ పీసీసీ చీఫ్ గుర్తు చేసుకున్నారు. అలాంటి జీవన్ రెడ్డి ప్రస్తుతం బీఆర్‌ఎస్ పార్టీకి కోరస్ ఇస్తున్నాడని విమర్శించారు. గతంలో కేకే, డీఎస్ లాగే జీవన్ రెడ్డి కూడా బాధపడుతారని చెప్పారు. రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు కోరుకున్నారని స్పష్టం చేశారు.

# కోటగుళ్ళ లో గంగాధర తాసిల్దార్ అంబటి రజిత పూజలు




**గణపురం ప్రతినిధి ఏప్రిల్ 20 (పీపుల్స్ న్యూస్ ):**ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సోమవారం అక్షయ తృతీయ పర్వదినానికి పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా గంగాధర తాసిల్దార్ అంబటి రజిత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# నేడు మంగళవారం మంగపేట మండలంలో ప్రజా దర్బార్ కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (పీపుల్స్ న్యూస్):**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను స్థానికంగానే తెలుసుకొని పరిష్కరించే విధంగా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మంగపేట మండలం మల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉదయం 9 గంటలకు, మంగపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 10:30 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో మంగపేట మండలంలోని మల్లూరు, మంగపేట గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, రెండు గ్రామాల పరిధిలోని ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ, డిఎఫ్ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు,అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు,సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేసిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో గోవిందరావుపేట మండలం కర్లపల్లి గ్రామానికి చెందిన చెరుకుల మల్లేష్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును గౌరవ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదలు, ఆపన్నహస్తం అవసరమైన కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు.లబ్ధిదారు చెరుకుల మల్లేష్ కుటుంబ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో చలివేంద్రం ప్రారంభించిన మంత్రి సీతక్క






**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20( పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో చలివేంద్రం ప్రారంభించిన మంత్రి సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున మధ్యాహ్నం సమయంలో ప్రజలు ఎవరు బయటకి రావద్దని, అత్యవసర పరిస్థితిలో రావాల్సి వస్తే తగు జాగ్రత్తలు పాటించాలని, ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి

**పాఠశాలలు, వసతి గృహాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి**
**గిరివాణి, ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి**
**జిల్లా కలెక్టర్,ఐటీడీఏ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్**





**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20( పీపుల్స్ న్యూస్):**విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, పాఠశాలలు, వసతి గృహాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, గిరివాణి, ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో ప్రజావాణి – గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను స్వయంగా కలెక్టర్‌కు అందించారు.జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమానికి 96, ప్రజావాణి కార్యక్రమానికి 26, మొత్తం 122 ఫిర్యాదులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు పాఠశాలలు, వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం వాటిని పర్యవేక్షించి, క్షేత్రస్థాయి పరిస్థితులపై సమగ్ర నివేదికను రూపొందించాలని సూచించారు. వంటశాల, స్టోర్ రూమ్, క్యాంపస్ పరిసరాలు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి లాంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను వెంటనే అందించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సి. హెచ్. మహేందర్ జి, ఏపీవో వసంతరావు, ఆర్డీఓ వెంకటేష్, డీడీ జనార్ధన్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ, ఐటీడీఏ ఏఓ, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం పునరాభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమం

**భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**




**కాళేశ్వరం ప్రతినిధి ఏప్రిల్ 20 (పీపుల్స్ న్యూస్):**పాల్గొన్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, తదితరులు. కాళేశ్వరంలో రూ.198 కోట్లతో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం పునరాభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం బస్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన సీఎం. హాజరైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, తదితరులు.

# పెద్దమ్మ గుడి శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క






**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (పీపుల్స్ న్యూస్):** వెంకటాపూర్ మండలంలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 30 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ గుడి శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని ప్రారంబించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, పంచాయతీ రాజ్ శాఖ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను,గ్రామ కమిటీ అధ్యక్షుడు చెన్నోజు శ్రీను, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు,మామిడిశెట్టి కోటి,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు యూత్ నాయకులు ,గ్రామస్థులు ,తదితరులు పాల్గొన్నారు

# చిన్న పిల్లల్లో విద్యా నైపుణ్యాన్ని పెంచడమే అంగన్వాడీ కేంద్రాల లక్ష్యం

**-అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్స్ డేలో సూపర్వైజర్ రజిత**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 (పీపుల్స్ న్యూస్ ):** చిన్నపిల్లల్లో విద్యా నైపుణ్యాన్ని పెంచడమే అంగన్వాడీ కేంద్రాలు లక్ష్యంగా పెట్టుకున్నాయని అంగన్వాడీ సూపర్వైజర్ రజిత అన్నారు. సోమవారం మొగుళ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఆరేపల్లి, మొగుళ్లపల్లిలోని 4, 5 అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్స్ డే కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రీ స్కూల్ విద్యా ప్రాముఖ్యతను వివరించారు. పిల్లల మెదడు పుట్టినప్పటి నుండి 5 సంవత్సరాలు పూర్తయ్యే వరకు 90 శాతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కాలంలోని పిల్లలకు ఎంత విద్య నేర్పితే అంత విద్యను నేర్చుకోగలుగుతారన్నారు. పిల్లల వయసుకు తగ్గ అభివృద్ధి మైలురాళ్లను అంచనావేసి అంగన్వాడీ కేంద్రాల ద్వారా అసెస్మెంట్ కార్డ్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ టీచర్స్ పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యను అందించి, ఇంటి వాతావరణాన్ని కల్పిస్తూ..పిల్లల యొక్క ఆలనా పాలన చూడాలన్నారు. రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలు పూర్తయ్యే వరకు గ్రామాలలోని పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని, తద్వారా పిల్లల అభివృద్ధిని అంచనావేసి, మంచి భవిష్యత్తుకు పునాదులు వేయడం అంగన్వాడీ కేంద్రాల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాల టీచర్స్ బత్తిని స్వప్న, వెల్దండి వెన్నెల, మోటే రజిత, అంగన్వాడీ కేంద్రాల ఆయాలు, పిల్లల తల్లులు, పిల్లలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# డీలిమినేషన్ లాగానే..బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడండి

**-జనగణనలో బీసీ కులగణన జరిగేలా ప్రధాని మోడీపై ఒత్తిడి పెంచాలి**



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20( పీపుల్స్ న్యూస్):** డీలిమిటేషన్ పై ఇండియా కూటమిని ఏకం చేసి పార్లమెంట్ లో ఏ విధంగా పోరాడారో..బీసీ డిమాండ్లపై కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి బీసీ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు..ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో బీసీ కులగణన చేపట్టేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. 2026 జనాభా లెక్కలు పూర్తికాకుండానే..131వ రాజ్యాంగ సవరణ పేరుతో మహిళా రిజర్వేషన్ల అమలు, డీలిమిటేషన్ చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ఆలోచనను అడ్డుకోవడం శుభ పరిణామం అన్నారు. ఇదే స్ఫూర్తితో..సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేసేలా, తెలంగాణలో చేసిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ఆమోదించే విధంగా, దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీ కులాలను లెక్కించే విధంగా కేంద్రంతో పోరాడాలన్నారు. ఈ విషయంలో మొత్తం బీసీ సమాజం కాంగ్రెస్ వెంట నడుస్తుందన్నారు.

## అధిముల రాముపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదు.. నిధుల గోల్‌మాల్‌పై ప్రశ్నించినందుకే కక్షసాధింపు చర్యలు

**-- దళిత సంక్షేమ సంఘం కోశాధికారి సుంకే దీప్తి**



**బాలానగర్ ఏప్రిల్ 21 ( పీపుల్స్ న్యూస్)ం** తెలంగాణ దళిత సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు అధిముల రాము పై ఇటీవల కొన్ని దినపత్రికల్లో వచ్చిన కథనాలను సంఘం క్రియాశీల సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం ప్రతినిధులు మాట్లాడు తూ ఆ వార్తలు కేవలం దుష్ప్రచారమేనని కొట్టిపారేశారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాల వేళ ఎమ్మెల్యేను మభ్యపెట్టారన్న వార్తల్లో నిజం లేదని, వ్యవస్థాపక సభ్యులుగా తాము ఎంతో కాలంగా సంఘం అభివృద్ధి కోసం శ్రమిస్తున్నామని సభ్యులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంఘం కోశాధికారి సుంకే దీప్తి మాట్లాడుతూ సంచలన విషయాలను వెల్లడించారు. ఇటీవల జరిగిన జయంతి ఉత్సవాలకు వచ్చిన విరాళాలు, ఖర్చుల వివరాలను అడిగినందుకే తమపై బురదజల్లుతున్నారని ఆమె ఆరోపించారు."సంఘానికి రావాల్సిన విరాళాలను కొందరు తమ వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నారు. దీనిపై వివరణ కోరినందుకే మాపై తప్పుడు వార్తలు రాయిస్తున్నారు."సుంకే దీప్తి, కోశాధికారి. కనీసం ప్రాథమిక సమాచారం సేకరించకుండా, తమ వివరణ తీసుకోకుండా ఏకపక్షంగా వార్తలు ప్రచురించడం పట్ల సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది పత్రికా విలువలకే విరుద్ధమని వారు పేర్కొన్నారు. సంఘంలో ఉన్న అంతర్గత విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, అంతే తప్ప అనవసరమైన ఆరోపణలతో దళిత సంక్షేమ సంఘం ప్రతిష్టను బజారున పడేయవద్దని సభ్యులు కోరారు. తక్షణమే సంఘం పేరుతో ఒక అధికారిక బ్యాంకు ఖాతా ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొని అధిముల రాముకు తమ పూర్తి మద్దతు ప్రకటించారు.

## ప్రజలు ఆశీర్వదించిన అసెంబ్లీ రావాలి..!

**--- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్**



**బాలానగర్ ఏప్రిల్ 21 ( పీపుల్స్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వ్యవస్థలో అసెంబ్లీకి అత్యంత ప్రాధాన్యం ఉంది. ప్రజల సమస్యలను చర్చించే వేదికగా, ప్రభుత్వాన్ని ప్రశ్నించే బాధ్యతతో కూడిన ఈ వ్యవస్థలో ప్రతిపక్షం కీలక పాత్ర పోషించాలి. అయితే ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటూ కేవలం బహిరంగ సభలకు మాత్రమే పరిమితమవుతున్న తీరు తీవ్రంగా విమర్శనీయమని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ప్రజల ఓట్లతో ఎన్నుకోబడిన నాయకుడిగా, ముఖ్యంగా ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీలో పాల్గొనడం ఆయన రాజ్యాంగబద్ధ బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. రైతుల సమస్యలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి ముఖ్యమైన అంశాలపై అసెంబ్లీలో చర్చించకుండా బయట సభల్లో విమర్శలు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడం కాదా అని ప్రశ్నించింది.బహిరంగ వేదికలపై విమర్శలు చేయడం సులభమని, కానీ అసెంబ్లీలో వాస్తవాలు, గణాంకాలతో మాట్లాడాల్సిన బాధ్యతను తప్పించుకోవడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డారు. ఇది బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వెంటనే అసెంబ్లీకి హాజరై ప్రజల సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ తన బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. లేకపోతే ఇది ప్రజల తీర్పును అవమానించినట్టే అవుతుందని, తెలంగాణ ప్రజలు అన్ని పరిణామాలను గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటారని హెచ్చరించారు.


## మహాత్మ శ్రీ బసవేశ్వరుని ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి...


**బిసి అభివృద్ధి అధికారి జ్యోతి**



**ఖమ్మం/ ఏప్రిల్ 20/(పీపుల్స్ న్యూస్ ):** మహాత్మ శ్రీ బసవేశ్వరుని ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి.జ్యోతి అన్నారు.కలెక్టరేట్ లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మహాత్మా శ్రీ బసవేశ్వరుని జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులతో కలిసి పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేసి బసవేశ్వర చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జీవీ కృష్ణారావు, ఎం.నందిని, ఆర్.భాగ్యమ్మ, బి.నరేష్ కుమార్, బి.భార్గవ్, ఆర్. భరణి, రాజేంద్ర ప్రసాద్, కె.కోటేశ్వరరావు, జికెవి బలరాంశ్రీ, బి.సాయి విజయ్, బీసీ కుల సంఘ నాయకులు మహాత్మ శ్రీ బసవేశ్వర విశిష్టతను, వారి జీవిత ఆశయాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మహామ్మేరు దేవాలయ ఆద్యశిలాస్థాపనోత్సవం...







**పటాన్ చెరు,ఏప్రిల్ 20 (పీపుల్స్ న్యూస్) :** సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజక వర్గం ఫసల్‌వాది లోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ప్రాంగణం సోమవారం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని, పీఠాధిపతులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి దివ్య పర్యవేక్షణలో అత్యంత అరుదైన 'మహామ్మేరు దేవాలయ' నిర్మాణానికి ఆద్యశిలాస్థాపనోత్సవం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్న ఈ ఉత్సవాలు వేద మంత్రోచ్ఛారణలు, భక్తుల జయజయధ్వానాల మధ్య శాస్త్రోక్తంగా కొనసాగుతున్నాయి.సోమవారం ఉదయం 8:01 గంటలకు గణపతి పూజ గురుపూజతో ఉత్సవాలు అంకురార్పణ జరుపుకున్నాయి. అనంతరం భక్తులందరూ కలిసి సామూహికంగా నిర్వహించిన శతావర్తన హనుమాన్ చాలీసా పారాయణం ఉంటుందని తెలిపారు.

# ఆ ఒక్కటీ అడక్కు!

**-వైన్ షాప్ ల వద్ద మందుబాబులకు తరచు వినిపిస్తున్న మాట**
**-వైన్స్ లలో బ్రాండెడ్ మందులు బంద్**
**-బ్రాండెడ్ సీసాలలో కల్తీ మద్యం**
**-బెల్ట్ షాపులలో అన్నీ కనువిందు**
**-ఒక్కొక్క మద్యం సీసాపై అదనంగా 25 రూపాయల బాదుడు**
**-నెలవారి మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు**
**-మత్తులో చిత్తవుతున్న కూలీల బ్రతుకులు**

**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 (పీపుల్స్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని వైన్స్ షాపుల నిర్వాహకులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారుల అండదండలతో మద్యం విక్రయాలు కొనసాగిస్తూ మూడు పువ్వులు ఆరు కాయలు లాగా అందిన కాడికి దండుకుంటున్నారు. వైన్ షాపులు బెల్ట్ షాపులకు అధిక ధరలకు మద్యంను అమ్మగా..బెల్ట్ షాపుల నిర్వాహకులు మరో 25 రూపాయలు జత చేసి అమ్ముతున్నారని, వైన్స్ షాప్ లలో బ్రాండెడ్ మద్యాన్ని అమ్మడం లేదని, మద్యం బాబులు బాహాటం గానే చెప్తున్నారు. బ్రాండెడ్ సీసాలలో కల్తీ మద్యం ను విక్రయించడం మూలంగా ఎంతోమంది యువకులు, రైతులు, కూలీలు, మద్యం ప్రియులు అనారోగ్యాల పాలవుతున్నారని మండలంలో చర్చ కొనసాగుతోంది. మద్యం షాపులో బ్రాండెడ్ మద్యాన్ని అడిగితే..ఆ ఒక్కటీ అడక్కు అనే సమాధానం వినిపిస్తుందని నిర్వాహకులపై మద్యం ప్రియులు మండిపడుతున్నారు.

-అన్ని బ్రాండ్ల మద్యం బెల్టు షాపుల్లోనే

మొగుళ్లపల్లి మండల కేంద్రంలో రెండు వైన్ షాపులకు ప్రభుత్వం లైసెన్స్ మంజూరు చేయగా..ఆ వైన్ షాప్ నిర్వాహకులు సిండికేట్ గా ఏర్పడి..ఒకటి బెల్టు షాపుకు కేటాయించుకుని..మరొకటి రిటైల్ షాప్ గా ఏర్పడి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా..సంబంధిత అధికారుల కనుసన్నల్లోనే బ్రాండెడ్ మద్యంను రిటైల్ షాప్ లో అమ్మకుండా..బెల్టు షాపులకు కేటాయించిన వైన్ షాప్ ద్వారా అధిక ధరలకు బెల్ట్ షాపులకు విక్రయిస్తున్నారు. దీంతో మద్యం ప్రియులకు బ్రాండెడ్ మద్యం అందకుండా చేస్తున్నారు. దీంతో బెల్ట్ షాప్ లను ఆశ్రయించిన మద్యం ప్రియులకు తీవ్రమైన షాక్ తగులుతుంది. బెల్ట్ షాపుల నిర్వాహకుల వద్ద కావాల్సిన మద్యంకు ఎక్కువ మొత్తంలో డబ్బులు చెల్లించి జేబులను గుల్ల చేసుకోవాల్సి వస్తుందని మద్యం ప్రియులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ నిబంధనలను పాతాళగంగలో తొక్కి..వైన్ షాప్ నిర్వాహకులు ఆడిందే ఆట..పాడిందే పాటగా విచ్చలవిడితనంతో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ..బ్రాండెడ్ మద్యం సీసాలలో కల్తీ మద్యంను నింపి..ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

-మామూళ్ల మత్తులో అధికారులు

వైన్ షాప్ యజమానులు ఇచ్చే నెలవారి మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు మద్యంను ఆధిక ధరలకు విక్రయిస్తున్న వైన్స్ షాపుల్లో బ్రాండెడ్ మద్యం దొరకకపోయినా ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని, నిద్ర వ్యవస్థలో జోగుతున్నారని, బెల్ట్ షాప్ లకు కేటాయించిన మద్యం షాప్ లోనే బెల్ట్ షాప్ నిర్వాహకులు మద్యంను విక్రయించాలని, లేకుంటే అక్రమంగా కేసులు నమోదు చేస్తామని మండలంలో సంబంధిత అధికారులు హెచ్చరికలు జారీ చేసినట్లు సమాచారం. స్టిక్కర్ ఉన్న మద్యం ఉన్నదా..? లేదా అనే కోణంలో అధికారులు తనిఖీలు చేయడం దేనికి సంకేతమని,ఈ అధికారులు వైన్ షాప్ నిర్వాహకులకు కూలీలా? లేక ప్రభుత్వ ఉద్యోగులా అనే కోణంలో ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతి నెల వారికి వైన్ షాప్ ల నిర్వాహకులు మామూళ్లు ముట్టజెప్పి, బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ..తమ పని తాము చక్కబెట్టుకుంటున్నారని బాహాటంగానే విమర్శలు వినిపిస్తున్నాయి.

-మద్యం మత్తులో చిద్రమవుతున్న యువత, కూలీల బ్రతుకులు

ఒకపక్క ప్రభుత్వం నీతులు చెప్పుకుంటూనే..మరోపక్క బెల్ట్ షాపులను ప్రోత్సహించడం వలన గ్రామాలలోని యువత, కూలీల బ్రతుకులు చిద్రమవుతున్నాయని పలువురు మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని రోజువారి కూలీలు పొద్దంతా కష్టపడి సంపాదించిన సొమ్మును ఇలా బెల్ట్ షాపులలో, వైన్స్ షాపులలో దారపోస్తుంటే తమ కుటుంబాలు ఎలా బాగుపడతాయని నిరుపేద కుటుంబాలలోని మహిళలు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియక దీనమైన స్థితిలో తమ రోజువారి బతుకులను నెట్టుకొస్తున్నారు. మద్యం మత్తులో ఉన్న తమ మగవారితో రోజువారి వాగ్వాదాలతో కుటుంబాలు చిన్నభిన్నమవుతున్నాయని వాపోతున్నారు. దేశ భవిష్యత్తును నిర్మించే యువత..మద్యం మత్తులో ఊగి తులుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలు, మేధావులు, పలువురు రాజకీయ వేత్తలు, మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

-గ్రామాలలో బెల్ట్ షాపులను నియంత్రించేందుకు సర్పంచుల చర్యలు?

దేశ భవిష్యత్తును నిర్మాణం చేయాల్సిన యువత..మద్యంకు బానిసై వారి బావి భారత జీవితాన్ని మద్యం మత్తులో నాశనం చేసుకుంటున్నారని భావించిన మండలంలోని సర్పంచ్లు గ్రామాలలో బెల్ట్ షాపులను నియంత్రించేందుకు చర్యలను తీసుకునేందుకు ఒక ప్రైవేట్ ప్రదేశంలో సమావేశమైనట్లు సమాచారం. బెల్ట్ షాపుల దందా రోజు రోజుకి మూడు పువ్వులు..ఆరుకాయలు లాగా విక్రయిస్తుంటే.. గ్రామాలలోని యువత పెడదారి పడుతుంటే..రోజువారి కూలీల బ్రతుకులు చిద్రమవుతున్నాయని, గ్రామాల భవిష్యత్తు బాగుపడాలంటే..గ్రామాలలో బెల్ట్ షాపులను నియంత్రించాల్సిందేనని సర్పంచులు ఒక అభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. దీంతో బెల్ట్ షాపులను నియంత్రించేందుకు గ్రామపంచాయతీ తీర్మానాలతో పాటు, మండల పరిషత్ సమావేశంలో తీర్మానించేందుకు వారు నిర్ణయం తీసుకున్నట్లు ఉప సర్పంచ్ మీడియాకు తెలిపారు.

## అంబేడ్కర్ ఆశయాలకు అంకితభావం --- రాజగృహ, చైత్యభూమిలో కర్నాగరాజు కుటుంబం ఘన నివాళి

**బాలానగర్ ఏప్రిల్ 21 ( పీపుల్స్ న్యూస్):** ప్రపంచ పీడిత ప్రజలకు దారిదీపంగా నిలిచిన మహామానవుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి స్ఫూర్తి కేంద్రాలైన ముంబైలోని రాజగృహ మరియు చైత్యభూమిలను తెలంగాణ అంబేద్కరైట్ కుటుంబం ఘనంగా సందర్శించింది. సోమవారం ముంబైలోని దాదర్ ప్రాంతంలో ఉన్న ఈ చారిత్రాత్మక ప్రదేశాలకు హైదరాబాద్ నుంచి విచ్చేసిన ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, ప్రముఖ కార్మిక నాయకులు కర్నాగరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి చేరుకుని బాబాసాహెబ్‌కు భక్తిశ్రద్ధలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కర్నాగరాజు మాట్లాడుతూ "రాజగృహ, చైత్యభూమి వంటి బహుజన చారిత్రాత్మక ప్రదేశాలు మా ఉద్యమానికి అపారమైన బలం ఇస్తాయి. బాబాసాహెబ్ ఆలోచనలు మా జీవితాలకు



మార్గదర్శకం. ఆయన ఆశయాల సాధన కోసం మరింత శ్రమించేందుకు ఇక్కడే ప్రతిజ్ఞ చేస్తున్నానని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో స్వాగతం పలికిన ముంబై నాయకులు, స్థానిక ఎం.టి.బి.ఎఫ్ నాయకులు, గాయకులు భీంరత్న మాలజీ, బొమ్మ రాములు మహరాజ్, జర్నలిస్ట్ గుర్రం నరేష్ మహరాజ్, రమేష్ చౌవల్, మూలనివాసి మాలజీ, కర్నప్రేమ్, బొమ్మ అనిల్ కుమార్ మహరాజ్ కర్నాగరాజు కుటుంబాన్ని ఆత్మీయంగా ఆహ్వానించారు. బుద్ధుని పంచశీల ఖండువలతో సత్కరించి అతిథులైన తెలంగాణ కుటుంబానికి బుద్ధుడి పంచశీల ఖండువలు కప్పి, ముంబై మహానగరానికి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మికత, సమానత్వం, సోదరభావాన్ని ప్రతిబింబిస్తూ ప్రత్యేకంగా నిలిచిందని, అంబేద్కర్ ఆశయాలను హృదయంలో పెట్టుకున్న ఈ సందర్శన కేవలం యాత్ర మాత్రమే కాకుండా, బహుజన ఉద్యమానికి మరింత శక్తినిచ్చే సంకల్ప యాత్రగా నిలిచింది.

## శ్రీ రామాలయం గుడి నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి సీతక్క











**(లక్ష్మీదేవి పేట)ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20( పీపుల్స్ న్యూస్)** వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో శ్రీ రామాలయం గుడి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క గ్రామంలో నిర్మిస్తున్న రామాలయం గుడి నిర్మాణానికి ప్రభుత్వం నుండి సహకరిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, పంచాయతీ రాజ్ శాఖ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు సీనియర్ నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## అపరమేధావి డా. దివ్యమూర్తికి టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డ్.

**ఖమ్మం/ఏప్రిల్ 21/(పీపుల్స్ న్యూస్ ):** అపరమేధావి డా. దివ్యమూర్తికి హైదరాబాదులోని త్యాగరాయగానసభలో ఆదివారం నాడు టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డ్ వరించింది. ఈ అవార్డును జి.దివ్యమూర్తి ప్రముఖ వ్యాపారవేత్త చిల్లా రాజశేఖర్ రెడ్డి,మరియు మల్కాజ్గిరి విశ్రాంత జడ్జి బూర్గుల మధుసూదన్ రావు, చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. తదనంతరం ప్రముఖులు దివ్యమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. దివ్యమూర్తి ప్రతిభను గుర్తించి ఈ రికార్డును అందజేసినట్లు టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ సభ్యులు తెలియజేశారు.ఈ సందర్భంగా దివ్యమూర్తి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం తనకు సంతోషంగా ఉందని మరియు సన్మానం జరగడం సంతోషంగా ఉందని అన్నారు. ఇప్పటివరకు తనకు 75 అవార్డులు వచ్చాయని, 137 వేదికల మీద సన్మానం జరిగిందని దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ రేవతి, చందు ఆంజనేయులు, గుర్రం విజయ్ కుమార్, రమేష్ తేజ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 20 ( పీపుల్స్ న్యూస్) :** పార్టీ తన నిబద్ధత గల కార్యకర్తలకు, వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ సర్కిల్ శంభీపూర్ లోని కార్యాలయంలో దుండిగల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆకుల భరత్ కుమార్ కుమారుడి కంటి ఆపరేషన్ కోసం సోమవారం తన కార్యాలయంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. భరత్ కుమార్ క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలలో తన చురుకైన భాగస్వామ్యానికి, నిబద్ధతకు విస్తృతంగా గౌరవించబడ్డారు. ఆయన ఇటీవల రోడ్డు ప్రమాదం లో ప్రాణాలు కోల్పోవటం జరిగింది , ఆయన కుటుంబం కష్టకాలంలో ఉంది. , ఆయన కుమారుడికి అత్యవసర కంటి ఆపరేషన్ అవసరం కావడంతో, కుటుంబంపై ఆర్థిక భారం పడింది. పరిస్థితిని అర్థం చేసుకుని వారి కుటుంబానికి తన కార్యాలయంలో వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి ఆయన చేసిన అంకితభావ సేవకు గౌరవ సూచకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు అమరం గోపాల్ రెడ్డి గారు, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఆనంద్ కుమార్, శంకర్ నాయక్, మహేందర్ యాదవ్, భరత్ కుమార్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి క్రిష్ణ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింగ్ గౌడ్, మహేష్ దారా, విష్ణు యాదవ్, వీరేష్, శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ యాదవ్, అభి, కుటుంబ సభ్యులు ఆకుల భాస్కర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ నికత్ జరీన్ ను అభినందించిన డిజిపి బి. శివధర్ రెడ్డి

**హైదరాబాద్ :క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 20, (పీపుల్స్ న్యూస్)** మంగోలియాలోని ఉలాన్‌బాటర్‌లో ఈ నెల 2 నుంచి 12వ తేదీ వరకు జరిగిన ప్రతిష్టాత్మక బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాన్ని సాధించిన డిఎస్పీ నిఖత్ జరీన్‌ను రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి సోమవారం తన కార్యాలయంలో అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో అద్భుత ప్రదర్శన కనబరిచి రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టను ఇనుమడింపజేసిన నిఖత్ జరీన్ ను డిజిపి కొనియాడారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని








ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.అదేవిధంగా, ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్, తెహ్రీ లేక్ వేదికగా ఏప్రిల్ 8 నుండి 12 వరకు నిర్వహించిన '25వ ఆల్ ఇండియా పోలీస్ వాటర్ స్పోర్ట్స్ క్లస్టర్ పోటీల్లోనూ తెలంగాణ పోలీసులు సత్తా చాటారు. రోయింగ్ కాక్స్‌లెస్ పెయిర్ – 500 మీటర్ల విభాగంలో 1వ బెటాలియన్ టీజీఎస్పీకి చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎన్. రామకృష్ణ , సీఏఆర్ సిద్దిపేటకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ జె. రాజు అద్భుత ప్రతిభను కనబరిచి రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. వీరిని డిజిపి అభినందించారు.అభినందన కార్యక్రమాలలో శాంతి భద్రతల అదరపు డిజిపి మహేష్ ఎం భగవత్, స్పోర్ట్స్ ఐజిపి గజరావు భూపాల్, స్పోర్ట్స్ ఆఫీసర్ ఆర్వి రామారావు, కోచ్ పి. కృష్ణారావు (హెడ్ కానిస్టేబుల్, డీఏఆర్ వనపర్తి) తదితరులు పాల్గొన్నారు.

## 'గొప్ప అవకాశాన్ని కోల్పోయారు.. ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాలకు పెద్ద నష్టం జరిగింది:

**అమరావతి :**2029 నుంచి చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. మూడింట రెండొంతుల మెజారిటీ రాకపోవడంతో బిల్లు వీగిపోయిన సంగతి తెలిసిందే. ఈ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పందించారు. ఈ బిల్లును వ్యతిరేకించి ప్రతిపక్షాలు చాలా పెద్ద తప్పు చేశాయని.. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని చెప్పుకొచ్చారు.'131వ రాజ్యాంగ సవరణ బిల్లును వ్యతిరేకించడం వల్ల నష్టం జరిగింది. భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన ప్రస్తుతం జరుగుతున్న జనాభా లెక్కల ఆధారంగా ఉంటుంది. దీనివల్ల ఆంధ్రప్రదేశ్ సహా దక్షిణ భారతంలోని రాష్ట్రాల



సీట్ల వాటా గణనీయంగా తగ్గుతుంది. ఈ బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్ నేతృత్వంలోని "ఇండియా గ్రూప్" పార్టీలు తమ గొయ్యిని తామే తవ్వుకోవడమే కాకుండా.. దక్షిణ భారతదేశానికి పూడ్చలేని నష్టాన్ని మిగిల్చారు. దక్షిణాది రాష్ట్రాలకు జరిగే నష్టాన్ని నివారించే ఒక గొప్ప అవకాశాన్ని కోల్పోయారు' అంటూ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.'అలాగే131వ రాజ్యాంగ సవరణ బిల్లువిషయంలో కాంగ్రెస్ నేతల ప్రసంగాలు వాస్తవాలు కాదు, కేవలం ఊహాగానాలు, 'ఒకవేళ ఇలా జరిగితే?' అనే అంచనాలపై ఉన్నాయి. లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత వాటా (లోక్‌సభ సీట్లు) న్యాయబద్ధంగా ఉంటే, ఈఅంచనాలపై ఉన్నాయి. లోక్‌సభలో పెరుగుదల కూడా న్యాయంగానే ఉంటుంది. మన వాటా ఇప్పటికీ 4.6% కంటే పైనే ఉంటుంది. దక్షిణ భారత రాష్ట్రాల వాటా 23.76% నుంచి 23.87%కి పెరిగి ఉండేది. ఈ బిల్లును తిరస్కరించడం వల్ల కచ్చితంగా ఎవరికి ప్రయోజనం చేకూరుతుందో ఇప్పటికీ తెలియడం లేదు' అంటూ మరో ట్వీట్ చేశారు.కేంద్రం 2029 నుంచి చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా 131వ రాజ్యాంగ సవరణ బిల్లును శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అయితే ఈ బిల్లుకు అవసరమైన మెజార్టీ రాకపోవడంతో బిల్లు వీగిపోయింది. శుక్రవారం లోక్‌సభలో ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా.. మొత్తం 528 మంది సభ్యుల్లో బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 230 మంది ఓటేశారు. మూడింట రెండొంతుల మెజార్టీ రాకపోవడంతో బిల్లు వీగిపోయినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించిన సంగతి తెలిసిందే.

## మరో 100 జన్మలైనా అమరావతి పూర్తికాదు

**అమరావతి :**రాష్ట్ర విభజన జరిగి 12 ఏళు పూర్తవుతున్నా ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధాని లేకపోవడాని కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే కారణమని అంబటి రాంబాబు విమర్శించారు. రాజధాని నిర్మాణం పేరుతో కేవలం అవినీతి, కమీషన్ల కోసమే అమరావతిని వాడుకుంటు న్నారని అంబటి ఆరోపించారు. కేంద్రం నిధులిచ్చినా శాశ్వత భవనాలు కట్టకుం డా, తాత్కాలిక కట్టడాలతో కాలక్షేపం చేశారని మండిపడ్డారు.అమరావతి అనేది ఎప్పటికీ పూర్తికాని ఒక అంతులేని కథ అని రాంబాబు అన్నారు. ఈ జన్మలోనే కాదు, మరో 100 జన్మలెత్తినా అమరావతి పూర్తి కాదని ఎద్దేవా చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు



'మూడు రాజధానుల' ద్వారా అభివృద్ధిని వికేంద్రీకరించాలని చూస్తే.. చంద్రబాబు వ్యవస్థలను అడ్డం పెట్టుకుని అడ్డుకున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అమ రావతి అంశాన్ని నాన్చుతున్నారని దుయ్యబట్టారు.

## అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని నడిపించే విజనరీ లీడర్ చంద్రబాబు

**నంద్యాల, ఏప్రిల్ 20 :** ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు సమపాళ్లలో అందించేందుకు సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని ఏపీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వ్యాఖ్యానించారు. జగన్ హయాంలో అనాథగా మారిన ఏపీని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు తిరిగి గాడిలో పెట్టారని పేర్కొన్నారు. (సోమవారం) బనగాన పల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయం లో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, బనగానపల్లెలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడారు.భగవంతుడు చంద్రబాబుకు ఆయురారోగ్యాలు అందించి, భవిష్యత్తులో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే శక్తిని ఇవ్వాలని బీసీ జనార్దన్ రెడ్డి కోరుకున్నారు. బనగానపల్లె నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజల తరపున చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పటిష్ఠమైన వ్యవస్థ ఏర్పడాలన్న, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్న చంద్రబాబు వంటి దృఢమైన నేతతోనే సాధ్యమని ఉద్ఘాటించారు. పేదల అభ్యున్నతి – సంక్షేమం కోసం నిరంతరం చంద్రబాబు పరితపిస్తున్నారని పేర్కొన్నారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని చెప్పిన దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ ఆశయాలను చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. నవ్యాంధ్ర అభివృద్ధి, పేదల అభ్యున్నతి కోసం సీఎం సేవలను ఉపయోగిం చుకుంటామని అన్నారు. భవిష్యత్తులో టెక్నాలజీ ఏవిధంగా మార్పు చెందుతుందో.. ముందే ఊహించగల విజనరీ లీడర్ చంద్రబాబు అని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

## ఏపీ వ్యాప్తంగా ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు

**అమరావతి, ఏప్రిల్ 20:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ 76వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు చేసుకుంటున్నారు. కేక్ కటింగ్, అన్నదానం, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా కూడా సీఎంకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టీడీపీ శ్రేణులు వివిధ సేవా



కార్యక్రమాలు, సంబరాలతో చంద్రబాబు జన్మదినాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. అమరావతి: టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య, టీడీ జనార్ధన్ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం పుట్టినరోజు వేడుకల్లో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు 76 కేజీల కేక్ కట్ చేశారు. సీఎం చంద్రబాబుకు బర్త్డే విషెస్ తెలియజేస్తూ రెండు ప్రత్యేక పాటలను ఆవిష్కరించారు.అనంతపురం: చంద్రబాబు జన్మదినం సందర్భంగా అనంతపురంలో సంబరాలు అంబరాన్నంటాయి. టీడీపీ కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ షరీఫ్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్.. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయానికి టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సంబరాలు చేసుకున్నారు. సీఎం పుట్టిన రోజు సందర్భంగా కళ్యాణదుర్గంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.. రక్త దానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. మెగా రక్తదాన శిబిరానికి వేలాదిగా టీడీపీ అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఇప్పటికే ఐదు వేల మందికి పైగా రక్తదానం చేశారు. మెగా రక్తదాన శిబిరంలో ఎన్టీఆర్ ట్రస్ట్, రెడ్ క్రాస్‌తో పాటు పలు జిల్లాలకు చెందిన స్వచ్ఛంద రక్తదాన సంస్థలు పాల్గొన్నాయి.నెల్లూరు: ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఏఎంసీ ప్రాంతంలో ఆనం భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి కూటమి పార్టీల నేతలు, శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో ఉండాలని మంత్రి ఆనం కుటుంబసభ్యులు మహాయజ్ఞం నిర్వహించారు. పది వేల మంది మహిళలకు చీరలు, కుట్టు మిషన్ల పంపిణీకి ఏర్పాట్లు చేశారు.శ్రీ సత్య సాయి జిల్లా: కదిరిలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా కదిరిలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో టీడీపీ నేతలు ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో జీవించాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, టీడీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి నేతలు ఆలయంలో కొబ్బరికాయలు కొట్టారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆర్థిక విధ్వంసం, అరాచకం నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నేత ముఖ్యమంత్రి చంద్రబాబు అని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. భారతదేశ రాజకీయాలు చంద్రబాబు చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉందన్నారు. తెలుగుజాతి రాజకీయాలలో చంద్రబాబు ఒక చరిత్ర అని చెప్పుకొచ్చారు. నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి ఆయురా రోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆకాంక్షించారు.చిత్తూరు: సీఎం చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో సీబీఎన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుప్పం ప్రజల దాహార్తి తీర్చిన అపర భగీరథుడు చంద్రబాబు చిత్ర పటానికి మూడువందల బిందెల కృష్ణా జలాలతో మహిళలు అభిషేకం చేశారు. వంద ట్రాక్టర్లతో సీఎం చిత్రాలతో పల్లకీలతో ఊరేగింపు, భారీ బైక్, ఈ సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు పేరుమీద నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్విమ్స్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి.. సుమారు వెయ్యిమందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నాలుగు మండలాల్లో పేదలకు అన్న క్యాంటీన్ల ద్వారా ఉచిత భోజనం పంపిణీ చేశారు.

## చంద్రబాబు పక్కనున్న ఎన్ ఎస్కమాండర్‌కు అస్వస్థత

**విజయవాడ:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో కమాండర్ ఉన్నట్టుండి సొమ్మసిల్లి పడిపోయారు. చంద్రబాబు తన పుట్టిన రోజు సందర్భంగా సతీమణి భువనేశ్వరితో కలిసి విజయవాడలో అన్న క్యాంటీన్‌కు వెళ్లారు.. అక్కడ అల్పాహారం స్వీకరించారు. అనంతరం బయటకు వచ్చిన మాటల్లాడుతన్న సమయంలో ఓ చీూ+ కమాండర్ చంద్రబాబు పక్కనే నిలబడి ఉన్నారు. ఆయన అకస్మాత్తుగా కళ్లు తిరిగి పడిపోబోయారు.. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది కమాండర్‌ను పట్టుకుని పక్కన కూర్చోబెట్టారు. కమాండో డీహైడ్రేషన్ వల్లే కమాండర్ అస్వస్థతకు గురయ్యారు.. వెంటనే ఆయన్ను సీఎం కాన్వాయ్‌లోని అంబులెన్స్‌లో ప్రాథమిక చికిత్స అందించారు. ఆ తర్వాత ఆస్పత్రికి తరలించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా విజయవాడ పటమట అన్న



క్యాంటీన్‌కు సతీమణి భువనేశ్వరితో కలిసి వెళ్లారు. చంద్రబాబు దంపతులు అన్న క్యాంటీన్‌లో పేదలకు స్వయంగా అల్పాహారం వడ్డించారు.. వారిద్దరు అక్కడే అల్పాహారం స్వీకరించారు.రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆకలితో అలమటించకూడదని.. అందుకే ఎన్టీఆర్ తిరుమలలో ప్రవేశపెట్టిన నిత్యాన్నదానం స్ఫూర్తితో రాష్ట్రంలో 269 అన్న క్యాంటీన్ ప్రవేశ పెట్టామన్నారు చంద్రబాబు. ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణ.. అలాంటి రాష్ట్రంలో ఎవరూ ఆకలితో అలమటిం చకూడదన్నారు. పేదలకు గౌరవప్రదంగా,లైజ్డ్ కిచెన్ ద్వారా చాలా రుచికరమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని పేదలకు అందిస్తు న్నారన్నారు ముఖ్యమంత్రి. కేవలం రూ.5లకే మూడు పూటలా భోజనం అందిస్తున్నామని.. సామాన్య ప్రజలకు అన్న కేవలం రూ.5లకే మూడు పూటలా క్యాంటీన్లు ఎంతో ఉపయోగంగా ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 269 అన్న క్యాంటీన్లు ఉన్నాయని.. త్వరలో మరో ఐదు కూడా ప్రారంభిస్తామ న్నారు. అన్న క్యాంటీన్లకు ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా విరాళం ఇచ్చి అన్నదాన కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. రాష్ట్రంలోని పేదలను ఆదుకోవడానికి పీ4ను తీసుకొచ్చామని.. అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.చంద్రబాబుకు అన్న క్యాంటీన్ దగ్గర టీడీపీ కార్యకర్తలు, ప్రజలు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కూడా అందర్ని ఆప్యాయంగా పలకరించారు. మరోవైపు చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా సతీమణి నారా భువనేశ్వరి భారీ విరాళాన్ని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్‌లలో ఒక్కరోజు అయ్యే ఖర్చు రూ.76 లక్షల్ని విరాళంగా అందించారు. అన్న క్యాంటీన్లలో మూడుపూటలా ఇవాళ ఉచితంగా అన్నదానం చేస్తున్నారు.మరోవైపు పుట్టిన రోజు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు, దుర్గగుడి అర్చకులు ఆశీర్వచనం ఇచ్చారు.

## చంద్రబాబు ఎలాంటి విఘ్నాలు లేకుండా ముందుకు సాగాలి



**నెల్లూరు, ఏప్రిల్ 20:** దేశంలోనే రాజకీయంగా సీఎం చంద్రబాబు( గుర్తింపు పొందారని మంత్రి ఆనం రామనారాయణ రెడ తెలిపారు. దేశ, విదేశాలలో చంద్రబాబు జన్మదినాన్ని ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. నేటి యువత, మహిళలకు దిశానిర్దేశం చేస్తూ అనేక విద్య, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నార ని చెప్పారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉమ్మడిగా ఏపీ అభివృద్ధి, సంక్షేమం కోసం పాటు పడుతున్నారన్నారు. చంద్రబాబు నిరంతరం ప్రజల కోసం తపిస్తుంటారని మంత్రి తెలిపారు. ఆయనకు ఎలాంటి విఘ్నాలు లేకుండా ముందుకు సాగాలని, ఇంకా చాలాకాలం సీఎంగా ప్రజలకు తోడుగా ఉండాలని మహాయజ్ఞం నిర్వహించామన్నారు. కూటమి పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని మంత్రి తెలిపారు.మహిళలకు డ్వాక్రా రుణాలు, కుట్టు మిషన్లు అందించామని... 200 మంది గర్భిణీ మహిళలకు శ్రీమంతాలు చేశామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రైతుల భూములు లాక్కోవాలని చెల్లని పాసుపుస్తకాలు ఇచ్చిందని విమర్శించారు. ప్రస్తుతం రెవెన్యూ శాఖ ద్వారా పూర్తి హక్కులతో పాసుపుస్తకాలు, పొజీషన్ సర్టిఫికేట్లు పంపిణీ చేశామన్నారు.

# పాక్‌కు కొత్త ఇమేజ్ మోదీ విదేశాంగ విధానానికి భారీ ఎదురుదెబ్బ

అమెరికా- ఇరాన్ శాంతి చర్చల్లో పాకిస్థాన్ కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ పరిణామాలు ప్రధానమంత్రి నరేంద్ర విదేశాంగ వ్యూహానికి భారీ ఎదురుదెబ్బగా నిలిచాయని పేర్కొంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ దగ్గరవడం ఆందోళనకరమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. ఇది దేశ విదేశాంగ ప్రయోజనాలకు నష్టం కలిగించే అంశమని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.ఒకప్పుడు విదేశాంగ మంత్రి పేర్కొన్న దలాల్ దేశం ఇప్పుడు అమెరికా-ఇరాన్ శాంతి చర్చలకు వేదికగా నిలవడం విచిత్రమని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. ఏప్రిల్ 11, 12 తేదీల్లో ఇస్లామాబాద్‌లో జరిగిన తొలి దశ చర్చలు ఎలాంటి ఒప్పందం లేకుండానే ముగిసినా, మరో విడత చర్చలు జరగనున్నట్లు అమెరికా ప్రకటించడం గమనార్హమన్నారు. మొదటి దశ చర్చల అనంతరం సౌదీ అరేబియా, ఖతార్ దేశాల నుంచి 6 బిలియన్ డాలర్లు రుణంగా పాకిస్థాన్? తీసుకుందని అన్నారు. యూఏఈ నుంచి తీసుకున్న 3.5



బిలియన్ డాలర్ల అప్పును చెల్లించడంతో పాటు 1.43 బిలియన్ డాలర్ల యూరోబాండ్ బకాయిలను తీర్చిందని పేర్కొన్నారు. పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, అంతర్జాతీయంగా కీలక దౌత్య పాత్ర పోషించడం ఆశ్చర్యకరమన్నారు.'భారత్‌కు తీవ్రమైన ఎదురుదెబ్బ' గతంలో ఒసామా బిన్ లాడెన్ వంటి ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన చరిత్ర పాక్?కు ఉందని జైరాం రమేశ్? అన్నారు. అంతేకాకుండా, అఫ్గానిస్థాన్?లో డ్రగ్ రిహాబిలిటేషన్ కేంద్రాలపై దాడులు జరిపిన దేశంగా పేరొందిందని చెప్పారు. ఇక ఇటీవల పహల్గాం ఉగ్రదాడికి కూడా కారణమైందని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రస్తుతం పాకిస్థాన్ అంతర్జాతీయ వేదికపై కీలక పాత్ర పోషించడం మోదీ విదేశాంగ వైఫల్యాన్ని చూపుతుందని జైరాం రమేశ్ విమర్శించారు. పహల్గాం ఉగ్రదాడికి ఆజ్యం పోసి, రెచ్చగొట్టే, ఉద్రేకపూరిత వ్యాఖ్యలు చేసిన ఆర్మీ చీఫ్ అసీం మునీర్, అధ్యక్షుడు ట్రంప్?నకు దగ్గరవడం భారత్‌కు తీవ్రమైన ఎదురుదెబ్బ అని అన్నారు. ట్రంప్‌నకు దగ్గరగా ఉండే వర్గాలను పాకిస్థాన్ సమర్థంగా ప్రభావితం చేస్తోందని, భారత్ మాత్రం ఈ విషయంలో వెనుకబడిందని విమర్శించింది.'ఆ పరిస్థితి ఇప్పుడు లేదు'మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో 2008 ముంబయి ఉగ్రదాడుల తర్వాత పాకిస్థాన్?ను అంతర్జాతీయంగా ఒంటరిగా నిలబెట్టగలిగా మని గుర్తు చేశారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. మోదీ ప్రభుత్వ ప్రాంతీయ, అంతర్జాతీయ దౌత్య విధానాలు పాకిస్థాన్?ను ఒంటరిగా చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. ఈ పరిణామాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని భారత్ తన విదేశాంగ విధానాన్ని పూర్తిగా పునర్వి మర్శించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వానికి ఆ మార్పులు తీసుకురావడానికి సామర్థ్యం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఇక అమెరికా-ఇరాన్ మధ్య జరిగి తొలి విడతలో ఎలాంటి ఫలితం లేకపో యినా, ఇప్పుడు రెండో దశ చర్చలకు సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ప్రకటించారు. చర్చలు జరిపేందుకు తమ బృందం పాక్?కు వెళ్తుందని చెప్పారు. రెండు వారాల కాల్పుల విరమణ కూడా ఈ నెల 22తో ముగియనుంది. దీంతో ఈ చర్చల్లో కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించే అవకాశాలపై ఆశలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇరాన్ నుంచి ఇంకా అధికారిక ధృవీకరణ రాలేదు. ఏది ఏమైనా అంతర్జాతీయ రాజకీయాల్లో పాకిస్థాన్ దౌత్య పాత్ర పెరగడం, భారత్ విదేశాంగ విధానంపై చర్చకు దారితీస్తున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ విమర్శలు ఈ అంశాన్ని మరింత ప్రాధాన్యతతో ముందుకు తీసుకువచ్చాయి.

# 15 ఏళ్లు తక్కువేం కాదు, ఈసారి బెంగాల్‌లో బీజేపీ పాగా

బీర్భూమ్: పశ్చిమబెంగాల్‌లో దశాబ్దానికి పైగా టీఎంసీ అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ మార్పును తీసుకురావాలని ఓటర్లను కోరారు. సోమవారంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు వరుసగా మూడుసార్లు టీఎంసీకి అధికారం ఇచ్చారని, 15 ఏళ్లు అంటే అదేమంత తక్కువ సమయం కాదని చెప్పారు. దేశంలోని చాలా రాష్ట్రాలు కేవలం 5 నుంచి 8 ఏళ్లలో అభివృద్ధి సాధించాయని, దేశ ఆర్థిక వృద్ధిలో 10 శాతంగా ఉన్న పశ్చిమబెంగాల్ టీఎంసీ అధికారంలోకి వచ్చాక 5 శాతానికి పడిపోయిందని తెలిపారు.పశ్చిమబెంగాల్ ప్రజలు భయం గుప్పిట్లో ఉన్నారని, ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఈసారి బీజేపీకి బాసటగా నిలవాలని రాజ్‌నాథ్ సింగ్ కోరారు. 'భయాందోళనల మధ్య ఇక్కడి ప్రజలు కాలం నెట్టుకొస్తున్నారు. వారందరికీ ఒకటే చెప్పదలచుకున్నాను. ఈసారి మార్పు తప్పనిసరిగా రావాలి. బీజేపీకి మీరంతా అండగా నిలబడాలి' అని విజ్ఞప్తి చేశారు. మహిళా సాధికారతకు కేంద్రం



కట్టుబడి ఉందని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రధానమంత్రి మోదీ స్థిరనిశ్చయంతో ఉన్నారని చెప్పారు. 'కాకపోతే, రేపు అది జరిగి తీరుతుంది' అని భరోసా ఇచ్చారు.మెజారిటీ ఎంతంటే.. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయావకాశాలపై రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని సీట్లు వస్తాయనేది చెప్పలేను కానీ, బీజేపీకి స్పష్టమైన మెజారిటీ వచ్చితీరుతుందన్నారు. మూడింట రెండు వంతుల సీట్లు ఖాయమని చెప్పారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతలుగా ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# ప్రధాని మోదీ ప్రారంభోత్సవానికి ముందు రోజు

జైపూర్: ప్రధాని మోదీ ప్రారంభించాల్సిన రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పదుల సంఖ్యలో అగ్నిమాపక యంత్రాలు అక్కడకు చేరుకున్నాయి. మంటలను అదుపు చేసేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నించారు. ప్రారంభోత్సవానికి సిద్ధమైన ఈ రిఫైనరీకి భారీ నష్టం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పచ్‌పద్రలో సుమారు రూ.80,000 కోట్ల వ్యయంతో నిర్మించిన దేశంలోనే మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ప్రధాని మోదీ మంగళవారం ప్రారంభించాల్సి ఉన్నది.కాగా, సోమవారం ఈ ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. దీంతో మంటలు, పొగలు దట్టంగా వ్యాపించాయి. 20కు పైగా అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపుచేశారు. పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు ఈ అగ్నిప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు.మరోవైపు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్), రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌తో దేశంలోనే మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్



కాంప్లెక్స్‌ను నిర్మించారు. దిగుమతులపై ఆధార పడటాన్ని తగ్గించడం, దేశీయ ఉత్పత్తిని పెంచడం ద్వారా భారత ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ నేతృత్వంలోని ప్రభుత్వ హయాంలో 2013 సెప్టెంబర్ 22న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఈ రిఫైనరీకి తొలిసారి శంకుస్థాపన చేశారు. దీని ప్రాథమిక అంచనా వ్యయం రూ. 37,230 కోట్లు. అయితే కేంద్రంలో ప్రభుత్వం మారిన తర్వాత 2018 జనవరి 16న ప్రధాని మోదీ ఈ పునఃప్రారంభించారు. ప్రాజెక్ట్ ప్రాథమిక వ్యయాన్ని రూ. 43,129 కోట్లకు పెంచారు.

# టీవీకే చీఫ్ విజయ్ విడాకుల కేసు- విచారణ వాయిదా

కోలీవుడ్ స్టార్ హీరో, టీవీకే అధ్యక్షుడు విజయ్ వ్యక్తిగత జీవితం ప్రస్తుతం కోర్టు కేసుతో చర్చనీయాంశంగా మారింది. ఆయన భార్య సంగీత దాఖలు చేసిన విడాకుల పిటిషన్‌పై చెంగల్పట్టు ఫ్యామిలీ వెల్ఫేర్ కోర్టులో సోమవారం జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆ కేసును కోర్టు జూన్ 15కు వాయిదా వేసింది. ఆ రోజు విజయ్, సంగీత ఇద్దరూ తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేసింది.న్యాయవాదులు మాత్రమే హాజరు ఈ కేసు మొదట చెంగల్పట్టు ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టులో నమోదు కాగా, తర్వాత ఫ్యామిలీ వెల్ఫేర్ కోర్టుకు బదిలీ అయింది. ఫిబ్రవరి 26న జరిగిన మొదటి విచారణలో కోర్టు ఇరువురికీ సమన్లు జారీ చేసింది. ఆ తర్వాత ఈ కేసును ఏప్రిల్ 20కు వాయిదా వేసింది. సోమవారం జరిగిన విచారణకు మాత్రం విజయ్, సంగీత వ్యక్తిగతంగా హాజరుకాలేదు. వారి తరఫు న్యాయవాదులు మాత్రమే కోర్టులో హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యే అవకాశం ఇవ్వాలని!విచారణ సందర్భంగా జడ్జి ఇరువురు ఎప్పుడు హాజరవుతారనే విషయంపై ప్రశ్నించగా, న్యాయవాదులు జూన్‌లో హాజరవుతారని



తెలిపారు. దీంతో కోర్టు తదుపరి విచారణ తేదీని జూన్ 15గా నిర్ణయించింది. అదే రోజు ఇద్దరూ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరై తమ వాదనలు వినిపించాలని ఆదేశించింది. ఇక విజయ్ ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యే అవకాశం ఇవ్వాలని ఆయన తరఫు న్యాయవాది కోర్టును కోరినట్లు సమాచారం.మానసిక ఒత్తిడికి గురయ్యానన్న సంగీతఅయితే ఆ అభ్యర్థనను కోర్టు అంగీకరించలేదని తెలుస్తోంది. తదుపరి విచారణకు వ్యక్తిగత హాజరే తప్పనిసరి అని స్పష్టం చేసింది. అయితేసంగీత ఫిబ్రవరి 24న ఈ విడాకుల పిటిషన్‌ను దాఖలు చేశారు. 1999లో విజయ్‌తో వివాహం జరిగినట్లు, తవ ుకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నట్లు ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. వివాహం ప్రారంభంలో అన్నీ సవ్యంగా ఉన్నప్పటికీ, 2021 నుంచి పరిస్థితులు మారాయని, మానసిక ఒత్తిడికి గురయ్యానని ఆమె తెలిపారు.గత నాలుగేళ్లుగా ఒకే ఇంట్లో ఉంటున్నప్పటికీ, వాస్తవానికి విడిగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఈ అంశంపై వచ్చిన పోస్టులు తనతో పాటు తన పిల్లలకు అవమానాన్ని కలిగించాయని కూడా తెలిపారు. ఈ నేపథ్యంలో వివాహ బంధాన్ని రద్దు చేసి విడాకులు మంజూరు చేయాలని, లేదా శాశ్వత భరణం ఇవ్వాలని సంగీత కోర్టును కోరారు. కేసును ప్రజా దృష్టికి దూరంగా ఇన్ కెమెరా విధానంలో విచారణ జరపాలని కూడా ఆమె అభ్యర్థించారు. సెటిల్‌మెంట్‌పై చర్చలు?ఇదిలా ఉంటే, విడాకుల వ్యవహారంలో సెటిల్‌మెంట్ అంశం కూడా కోలీవుడ్‌లో పెద్ద చర్చకు దారితీసింది. విజయ్ ప్రకటించిన ఆస్తుల ఆధారంగా సుమారు రూ.250 కోట్ల వరకు సెటిల్‌మెంట్ కోరినట్లు కొన్ని మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. అయితే విజయ్ మాత్రం సంగీతకు రూ.35 కోట్ల వరకు సెటిల్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు, పిల్లల బాధ్యతను తానే తీసుకుంటానని చెప్పినట్లు సమాచారం. ఈ వార్తలపై అధికారిక ధ్రువీకరణ మాత్రం ఇంకా వెలువడలేదు.ఇప్పటివరకు సంగీత మాత్రమే విడాకుల పిటిషన్ దాఖలు చేయగా, విజయ్ తరఫున అలాంటి పిటిషన్ దాఖలు కాలేదని న్యాయవాదులు వెల్లడించారు. తదుపరి విచారణ రోజున ఆయన తన వాదనను కోర్టులో వినిపించే అవకాశం ఉంది. సినీ రంగంతో పాటు రాజకీయాల్లో కూడా చురుకుగా ఉన్న విజయ్‌కు ఈ కేసు కీలకంగా మారింది. జూన్ 15న జరిగే విచారణ కీలక మలుపుగా మారే అవకాశం ఉంది. ఇరువురు వ్యక్తిగతంగా హాజరై తమ వాదనలు వినిపించనున్న నేపథ్యంలో, ఈ కేసు తదుపరి దశపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# బీజేపీకి లొంగిపోయిన అన్నాడీఎంకే తమిళనాడును పాలించాలనే ఉద్దేశంతో ఆర్ఎస్ఎస్


దిల్లీ: తమిళనాడులోని అన్నాడీఎంకే అవినీతి కారణ ంగా బీజేపీకి లొంగిపోయిందని కాంగ్రెస్ అగ్రనే త రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రస్తుతం ఆ పార్టీ తమిళనాడులోకి బీజేపీ ప్రవేశానికి వాహ నంలా మారిందని విమర్శించారు. మరికొద్ది రోజుల్లో రాష్ట్రంలోని అసెంబ్లీ ఎన్నికలు జరగను న్న వేళ కన్యాకుమారిలో జరిగిన సభలో పాల్గొ న్న రాహుల్, బీజేపీ- అన్నాడీఎంకేపై తీవ్ర విమర్శలు చేశారు.రాష్ట్ర రాజకీయాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ, ద్రవిడ సిద్ధాంతాన్ని ఆర్ఎస్ఎస్ ద్వేషిస్తోందని, అదే తమిళనాడుపై పాలన సాధించాలనే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ప్రతి రాష్ట్రానికి సొంత స్వరూపం, సంస్కృతి, భాష ఉంటాయని గుర్తుచేసిన ఆయన, ఆ రాష్ట్ర ప్రజలే తమ



రాష్ట్రాన్ని పాలించాలి అన్నది కాంగ్రెస్ సిద్ధాంతమని తెలిపారు. బీజేపీ మాత్రం ఒకే సంస్కృతి, ఒకే భాష, ఒకే చరిత్ర అనే విధానాన్ని ముంద ుకు తీసుకెళ్తోందని రాహుల్ గాంధీ విమర్శిం చారు.ఇది భారతదేశంలోని విభిన్నతను దెబ్బతీసే ప్రయత్నమని ఆయన అభిప్రాయప డ్డారు. తమిళనాడు ప్రజలే తమ రాష్ట్రాన్ని పాలించాలని, దిల్లీ నుంచి నియంత్రణ ఉండకూ డదని స్పష్టం చేశారు. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభావంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తమిళనాడుపై నియం త్రణ సాధించాలనుకున్నారని ఆరోపించారు. ఆ క్రమంలో ఏఐఏడీఎంకే నాయకుడు పళనిస్వామి ద్వారా రాష్ట్రాన్ని ప్రభావితం చేయాలని ప్రయత్నించారని పేర్కొన్నారు.అగ్నికి ఆహుతి చేశారంటూ ఆరోపణలుతమిళ భాష, సంస్కృతి, చరిత్రను కాపాడేందుకు డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు కట్టుబడి ఉన్నాయని రాహుల్ గాంధీ అన్నారు. ప్రజల స్వాభిమానాన్ని కాపాడే పోరాటంలో ఈ కూటమి ముందుంటుందని చెప్పారు. అదే సమయంలో, మణిపూర్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై కూడా రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మణిపూర్‌లో శాంతియుత పరిస్థితులను బీజేపీ ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు. ఒకప్పుడు ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని అగ్నికి ఆహుతి చేశారని ఆరోపించారు. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ అక్కడ గృహయుద్ధ వాతావరణం కొనసాగుతోందని అన్నారు.మణిపూర్‌లో ఇటీవల జరిగిన దాడిలో ఐదేళ్ల బాలుడు, ఐదు నెలల శిశువు మృతి చెం దడం దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేపిందని తెలిపారు.

# 'హర్మూజ్'లో భారత నౌకలకు ఇండియన్ నేవీ అడ్వయిజరీ

హర్మూజ్ :జలసంధి (లో భారత జెండా తో ప్రయాణిస్తున్న రెండు నౌకలపై ఇరాన్ బలగాలు ఇటీవల కాల్పులు జరిపాయి. ఈ నేపథ్యంలో భారత జెండా కలిగిన నౌకలకు మన నౌకాదళం అడ్వయిజరీ జారీ చేసిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. లారక్ ఐలాండ్‌కు దూరంగా ఉండాలని, తమ నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాతే హర్మూజ్‌లో ప్రయాణించాలని నేవీ పేర్కొన్నది. ఆ జలసంధిని దాటేందుకు వేచి ఉన్న నౌకల భద్రతను నిర్ధారించేందుకే ఈ సూచనలని తెలిపింది. లారక్ ద్వీపం హర్మూజ్‌కు సమీపంలో ఉంటుందని చెప్పింది.యుద్ధం ప్రారంభమైన దగ్గరి నుంచి 11 నౌకలు ఈ జలమార్గాన్ని దాటాయి. ఈ జలసంధిని దాటిన చివరి ట్యాంకర్ దేశ్ గరిమ. అదేరోజు జగ్ అర్ణవ్, సన్మార్ హెరాల్డ్ ఈ మార్గంలో



ప్రయాణిస్తుండగా.. ఇరాన్ బలగాలు కాల్పులు జరిపాయి. ఈ ఘటనను విదేశాంగశాఖ ఖండించిన సంగతి తెలిసిందే. భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీని పిలిపించి ఈ ఘటనపై నిరసనను తెలియజేసింది. గతంలో తమ దేశానికి బయల్దేరిన అనేక నౌకల సురక్షిత ప్రయాణానికి ఇరాన్ సహకరించిందని సందర్భంగా గుర్తుచేసింది.

# నేతాజీకి సంబంధించి పిటిషన్



దిల్లీ:నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు సంబంధించిన చారిత్రక అంశాలపై పదేపదే ప్రజాప్రయోజన వ్యాజ్యాలు ( దాఖలు కావడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. నేతాజీ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ () వల్లే భారత స్వాతంత్ర్యం సాధ్యమైందని ప్రకటించాలని, ఆయనకు 'జాతీయ పుత్రుడు' హోదా ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిల్‌ను సోమవారం కోర్టు కొట్టివేసింది.సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. పిటిషనర్ పినాక్‌పాణి మొహంతి గతంలోనూ ఇదే తరహా పిటిషన్ దాఖలు వేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. కేవలం పాపులారిటీ కోసమే పిటిషనర్ ఇలాంటి పనులు చేస్తున్నట్లు కనిపిస్తోందని, చారిత్రక వాస్తవాలను న్యాయస్థానాలు నిర్ధారించలేవని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. పిల్ అధికార పరిధిని దుర్వినియోగం చేయవద్దని పిటిషనర్‌ను హెచ్చరించింది.నేతాజీ పుట్టినరోజు జనవరి 23, ఐఎన్ఏ వ్యవస్థాపక దినోత్సవం అక్టోబర్ 21 తేదీలను జాతీయ సెలవులుగా ప్రకటించాలని, కటక్‌లోని ఆయన జన్మస్థలాన్ని జాతీయ మ్యూజియంగా గుర్తించాలని పిటిషన్‌లో కోరారు. భవిష్యత్తులో పినాక్‌పాణి మొహంతి ఇదే అంశంపై ప్రజా ప్రయోజనాల పేరుతో ఎలాంటి వ్యాజ్యం దాఖలు చేసినా స్వీకరించవద్దని సుప్రీంకోర్టు తన రిజిస్ట్రీకి స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది.

# ఇరాన్ సైన్యం, దౌత్యంపై అతివాద ఐఆర్‌జీసీకి పట్టు- అరాగ్చీ లాంటి మితవాదులకు చెక్

ఇరాన్ : ఇరాన్ సైన్యంతో పాటు దౌత్య చర్చల బృందాలపై అతివాద ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) పట్టును సాధించారా? వాళ్లు మితవాదులను పక్కకు పెట్టారా ? అంటే ఔను అనే విశ్లేషణలే వినిపిస్తున్నాయని ప్రముఖ అమెరికా మీడియా సంస్థ సంచలన కథనాన్ని ప్రచురించింది. దీని ప్రకారం, గత వారాంతంలో (ఏప్రిల్ 18-19) ఐఆర్‌జీసీ కమాండర్ ఇన్ చీఫ్ అహ్మద్ వాహిది, ఆయన సన్నిహితులు కలిసి ఇరాన్ సైనిక, దౌత్యపరమైన నిర్ణయాధికారాలను తమ చేతుల్లోకి తీసుకున్నట్లు అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈక్రమంలో అహ్మద్ వాహిదికి సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మహ్మద్ బాఘర్ జోల్ఘాదర్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ హుస్సేన్



తాబ్ మద్దతు లభించినట్లు సమాచారం. ఈ పరిణామాలను బట్టి ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వంటి మితవాద నాయకులను అహ్మద్ వాహిది వర్గం పక్కన పెట్టినట్లు తెలుస్తోందని అమెరికాలోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది స్టడీ ఆఫ్ వార్ చెందిన నిపుణులు చెబుతు న్నారు.హర్మూజ్‌పై నిర్ణయం అందుకే మారిపోయింది అమెరికాతోహర్మూజ్ జలసంధిని చర్చలు, లెబనాన్ - ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందం అనం తరం హర్మూజ్ జలసంధిని తాత్కాలికంగా తిరిగి తెరవడానికి ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ అంగీకరించారు. దీనిపై ఏప్రిల్ 17న మధ్యాహ్నం ఆయన ప్రకటన విడుదల చేశారు. అయితే ఇరాన్ ఓడరేవుల ముట్టడిని అమెరికా కొనసాగిస్తున్న వేళ, హర్మూజ్‌ను మూసివేసి ఉంచడమే సరైన ప్రతిఘటన అవుతుందని ఐఆర్‌జీసీ కమాండర్? ఇన్ చీఫ్ అహ్మద్ వాహిది వాదించినట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో హర్మూజ్‌ను పూర్తిగా తెరుస్తున్నామని అబ్బాస్ అరాగ్చీ ప్రకటించిన 24 గంటల్లోపే అతివాద ఐఆర్‌జీసీ సారథ్యంలోని ఇరాన్ మిలిటరీ కమాండ్ మరో కీలక ప్రకటన జారీ చేసింది. ఇరాన్ ఓడరేవుల ముట్టడిని అమెరికా కొనసాగిస్తున్నందున, హర్మూజ్‌ను మూసివేస్తున్నట్లు వెల్లడించింది.

# కవిత పార్టీతో బిఆర్ఎస్‌కే దెబ్బ !

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్తపార్టీ ప్రకటన మరో నాలుగు రోజుల్లో రానుంది. ఆమె దూకుడు గా రాజకీయాలు నెరపుతున్నారు. టిఆర్ఎస్ పార్టీ పేరు ఖాళీగా ఉంది కనుక దానిని ఎవరైనా వాడుకో వచ్చని అన్నారు. అయితే ఈ నెల 25న ఆమె పార్టీ ప్రకటించనున్నారు. అప్పుడే పార్టీ పేరు ఏంటన్నది తెలుస్తుంది. ఈలోగా చేరికలను ప్రోత్సహిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, బిసిలు లక్ష్యంగా ఆమె చేరికలను ప్రోత్సహిస్తున్నారు. ఇకపోతే టిఆర్ఎస్ పార్టీని పునరుద్దరించే ఆలోచన ఉన్నట్లు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఇటీవల ప్రకటించారు. దీంతో ఇప్పుడు టిఆర్ఎస్ కవితకు దక్కిందా లేదా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే తెలంగాణ ఏర్పడ్డ తర్వాత రెండు పర్యాయాలు అధికారం దక్కడంతో అహంకారంతో విర్రవీగడం, ప్రజలను కావాలనే దూరం పెటట్డం, సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని చెప్పడం లాంటివన్నీ ప్రజలు గమనించారు. బుద్ధి చెప్పాలన్న నిర్ణయానికి వచ్చిన ప్రజలు కెసిఆర్‌ను ఓడించారు. ఎపిలో కూడా జగన్ ఇలాగే నిరంకుశంగా పాలించారు. సొంత డబ్బా కొట్టుకోవడం, సొంత ప్రయోజాలే పాలనగా చూడడం, మద్యం, ఇసుక, మట్టి మాఫియాలు పెరగడం వంటి కారణాలన్నీ తోడయ్యాయి. ప్రజాధనంతో విశాఖలో ఇంద్రభవనాలు కట్టుకోవడం వంటివన్నీ ఎదురుదెబ్బతీసాయి. అందుకే 11 సీట్లకే పరిమితం చేశారు. పాలకులు ఒళ్లు దగ్గరపెట్టుకుని పాలించాలి. తెలంగాణలో ఇప్పుడు రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు కూడా ఇదేవిధంగా పనిచేస్తున్నారు. పైకి ప్రజాపాలన అని చెప్పి ప్రకటనలు చేయడం తప్ప, ఒక్క అభివృద్ధి పని జరగడం లేదు. ఇది రేవంత్ కూడా గుర్తించాలి. లేకుంటే కాంగ్రెస్ పార్టీకి కూడా ఇదే గతి పడుతుంది. ఇకపోతే అపర చాణక్యుడిగా పేరొందిన కేసీఆర్ 2023 ఎన్నికల్లో ఓడిపోయాక కనసీం అసెంబ్లీకి రావడం లేదు. ప్రజల్లోకి రావడం లేదు. ఠంచన్‌గా జీతాలు మాత్రం పొందుతున్నారు. ఈ క్రమంలో పార్టీ పేరును మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితిగా మార్చే విషయం పరిశీలిస్తున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చాలనుకున్నప్పుడు అది సరైన నిర్ణయం కాదని వచ్చిన విమర్శలను పట్టించుకోలేదు. సరికదా జాతీయ పార్టీగా ప్రకటించి పలు రాష్ట్రాల్లో ఊరేగారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చాలనుకోవడం ఆత్మహత్యాసదృశం అవుతుందని వచ్చిన హెచ్చరికలను పెడచెవిన పెట్టారు. తెలంగాణ అన్న పేరుకు దూరమవడం తెలివి తక్కువ నిర్ణయమని గుర్తించలేకపోయారు. పార్టీలోని మెజారిటీ నాయకులు కూడా ఇదే అభిప్రాయంతో ఉండేవారు. అయితే ఎవరూ నోరు విప్పడానికి సాహసించలేకపోయారు. భిన్నాభిప్రాయాలను కేసీఆర్ ప్రోత్సహించేవారు కాదు. ఎవరు కూడా ఆయన నిర్ణయాలను నిలదీసే ధైర్యం చేసేవారు కాదు. ఇది పార్టీలో ప్రజాస్వామ్యం లేదనడానికి నిదర్శనం. కెసిఆర్ చెప్పిందే వేదం అన్నట్లుగా పార్టీ నడిచింది. ప్రాంతీయ పార్టీల్లో ఇది సహజమే అయినా ఆలోచనలను పంచుకోవాలి. కేసీఆర్‌లో అపర చాణుక్యుడని, అనేక తెలివితేటలు ఉన్నాయని, ఆయన వేసే రాజకీయ ఎత్తుగడలకు తిరుగుండదని, ఆయన ఎలా చెబితే అలాగే జరుగు తుందని నమ్మే స్థితికి పార్టీ నేతలు వచ్చారు. ఈ కారణంగానే తెలంగాణ రాష్ట్ర సమితిని జాతీయ పార్టీగా విస్తరించి భారత రాష్ట్ర సమితి పేరిట ఇతర రాష్ట్రాలలో కూడా పోటీ చేసి తగినన్ని సీట్లు



గెలుచుకొని కేంద్రంలో చక్రం తిప్పుతానని కేసీఆర్ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు. ఇతర ప్రాంతీయ పార్టీల నాయకులను కలిసి తనకుతాను అతిపెద్ద నాయకుడిగా ఊహించుకున్నారు. జాతీయ రాజకీయాల పేరుతో నేల విడిచి సాము చేసిన కెసిఆర్ బొక్కబోర్లా పడ్డారు. తెలంగాణను బాగుచేయకుండా, అవినీతికి గేట్లు తెరిచి, జాతీయ రాజకీయాలు అంటూ కేసీఆర్ ఊరేగడాన్ని తెలంగాణ సమాజం కూడా హర్షించలేదు. ఫలితంగానే 2023లో కెసిఆర్ ఓడించారు. పార్టీలో సమష్టి నిర్ణయాలు, ఆలోచనలకు తావులేకుండా చేయడం వల్లనే కేసీఆర్ రాజకీయంగా దెబ్బతిన్నారు. దీనికితోడు తెలంగాణ ఉద్యమంతో సంబంధం ఉన్న వారిని బయటకు తరిమేశారు. తమకు తిరుగు లేకుండా చూసుకున్నారు. పార్టీలో పోరాటం చేసిన వారెవరూ లేకుండా చేయడం వల్లనే బీఆర్ఎస్‌కు ప్రస్తుత దుస్థితి ఏర్పడింది. తండ్రీ, తనయులదే పెత్తనంగా సాగింది. ఇద్దరు నేతల్లో నియంతృత్వ పోకడలు పెరగడంతో సమష్టి నిర్ణయాలకు ఆస్కారం లేకుండా పోయింది. అధికారంలో ఉన్నప్పుడు తప్పులు చేశామని ఇంత కాలానికి కేటీఆర్ అంగీకరించారు. ఇదొక శుభ పరిణామం. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో, అతిశయంతో వ్యవహరించిన వారికి గుణపాఠాలు తప్పవు. ఎన్టీఆర్ అంతటి నాయకుడు కూడా ఎన్నికల్లో ఓడిపోయారు. ఈ ఉదంతాలు తెలిసి కూడా కేసీఆర్ అదే బాటలో అహంభావంతో వ్యవహరించారు. నేల విడిచి సాము చేశారు. పరాజయం మూటగట్టుకున్నారు. ఏ పార్టీకైనా బలమైన నాయకుడు ఎంత ముఖ్యమో స్వతంత్రంగా ఆలోచించి ప్రజాభిప్రాయాన్ని అధినాయకుడికి నిక్కచ్చిగా చెప్పగలిగిన నాయకులు కూడా అంతే అవసరం. కేవలం కొడుకు, అల్లుళ్లను పట్టుకుని వేలాడడం వల్లనే ఈ దుస్తితి ఏర్పడింది. కూతరు కవిత బయటకు పోయింది. ఆమె పార్టీ పెడితే మొదట దెబ్బతినేది కూడా బిఆర్ఎస్ అని గుర్తించాలి.

## 30 వరకు అజారుద్దీన్ మంత్రి పదవి



### ఈలోగా ఎమ్మెల్సీగా గవర్నర్ ఆమోదించాలి

### సిఎం వినతితో గవర్నర్ ఆమోదంస్తారా అన్న ఉత్కంఠ

**హైదరాబాద్,ఏప్రిల్ 20:** గతేడాది అక్టోబర్ 31న అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నిబంధనల ప్రకారం చట్టసభల్లో సభ్యుడు కాకుండా మంత్రి పదవి చేపడితే కచ్చితంగా ఆరు నెలల్లో ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. అజారుద్దీన్‌కు ఈ నెల 30తో ఆ గడువు ముగుస్తుంది. ఈలోగా ఆయన ఎమ్మెల్సీ కాకపోతే మంత్రి పదవికి రాజీనామా చేయక తప్పదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ముందు హడావిడిగా ఆయనను కేబినేట్‌లోకి తీసుకున్నారు. ప్రస్తుతం గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీ పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిపై గత బీఆర్ఎస్ నుంచి వివాదాలు కొనసాగుతున్నాయి . కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కోదండరాం, అమీర్ అలీఖాన్ పేర్లను మంత్రివర్గం సిఫార్సు చేసింది. దీన్ని బీఆర్ఎస్ నేతలు న్యాయస్థానంలో సవాల్ చేశారు. ఇద్దరి ఎమ్మెల్సీ పదవులను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఆ తర్వాత మంత్రివర్గం అమీర్ అలీఖాన్ స్థానంలో అజారుద్దీన్ పేరును చేర్చి.. మళ్లీ కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫార్సు చేసింది కానీ, విషయం న్యాయస్థానంలో ఉండటంతో వారు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయలేదు. తెలంగాణలో ఎమ్మెల్సీల ఎంపికకు తమ ఉత్తర్వులు అడ్డుకావని ఇటీవల సుప్రీంకోర్టు చెప్పిన నేపథ్యంలో.. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న ఎమ్మెల్సీ ఫైల్ క్లియరెన్స్ కోసం సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌ను కలిసినట్టు సమాచారం. వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించాలని కోరారు. ఈ వారం, పదిరోజుల్లో గవర్నర్ ఆమోదిస్తే అజారుద్దీన్ మంత్రిగా ఉంటారు. లేదంటే మళ్లీ మాజీ కాక తప్పదు. గవర్నర్ కోర్టులో ఇప్పుడు బాల్ ఉంది. ఇద్దరు ఎమ్మెల్సీల్లో కోదండరాం పేరును ఆమోదించేందుకు గవర్నర్ సానుకూలత వ్యక్తం చేసినట్టు తెలిసింది. అజారుద్దీన్ విషయంలో సందిగ్ధంలో ఉన్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై ఏసీబీ కేసు నమోదైందని, మూడు ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని గవర్నర్ కార్యాలయం గుర్తించినట్టు తెలిసింది. రూ.3.8కోట్ల ఆర్థిక అవకతవకల మీద ఈడీ విచారణ ఎదుర్కొని, ఇదే కేసులో ఆయనపై చార్జ్‌షీట్ ఉన్నదని గుర్తించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ఫైల్‌ను న్యాయసమీక్షకు పంపినట్టు తెలిసింది. న్యాయనిపుణుల సలహా మేరకు తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం. రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్‌ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేసేందుకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా అభ్యంతరం వ్యక్తం చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ఆర్థిక అవకతవకల కేసులో ఈడీ విచారణ ఎదుర్కొన్న నేపథ్యంలో ఆయన్ను నేరుగా ఎమ్మెల్సీగా ఆమోదించేందుకు అంగీకరించలేదని తెలిసింది. న్యాయనిపుణుల సలహా తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని గవర్నర్ తేల్చిచెప్పినట్టు తెలిసింది. అజారుద్దీన్‌కు మరో 10రోజులే డెడ్‌లైన్ ఉన్నది. ఆయన మంత్రిగా కొనసాగాలంటే ఈలోగా ఎమ్మెల్సీ కావాల్సిన అనివార్యత ఏర్పడింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం గవర్నర్‌తో భేటీ అయ్యారు. గవర్నర్ కోటాలో ముద్దసాని కోదండరాంరెడ్డి, మహ్మద్ అజారుద్దీన్ పేర్లను సిఫార్సు చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఇప్పటికే గవర్నర్‌కు పంపింది. ఈ ఇద్దరు పేర్లను ఆమోదించాల్సిందిగా రేవంత్‌రెడ్డి గవర్నర్‌ను అభ్యర్థించారు. గవర్నర్ తీసుకునే నిర్ణయంతో ఈ ఇద్దరి భవితవ్యం ఆధారపడి ఉంది..

## కెటీఆర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే సంజయ్

### అక్రమ సంపాదనతో వచ్చిన అహంకారమని విమర్శ

**జగిత్యాల,ఏప్రిల్20:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌దే క్రాస్‌బ్రీడ్ అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్‌లో చేరబోతున్న సమయంలో తనపై వచ్చిన విమర్శలకు ఆయన తీవ్రంగా స్పందించారు. ఆయన జగిత్యాలలో మీడియాతో మాట్లాడుతూ.. తనను క్రాస్ బ్రీడ్ నాయకుడని కేటీఆర్ సంబోధించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 'నేను రాజకీయ వ్యభిచారినైతే.. నువ్వు వ్యభిచార కొంప నడిపావా గతంలో వైసీపీ, కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకున్న నీదా క్రాస్ బ్రీడ్.. నాదా..' అని కేటీఆర్‌ను నిలదీశారు. గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో చంద్రశేఖర్ గౌడ్‌ను నిలబెట్టి.. జీవన్‌రెడ్డికి క్రాస్ ఓటేయించిన



క్రాస్‌బ్రీడ్ నాయకుడు కేటీఆర్.. అక్రమ సంపాదనతో వచ్చిన అహంకారంతో మాట్లాడుతు న్నారని మండిపడ్డారు. కల్వకుంట్ల కుటుంబ అహంకారపూరిత వ్యాఖ్యలతోనే రాష్ట్రంలో వెలమ జాతి గౌరవం తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేటీఆర్ రాజకీయాల్లోకి రాక ముందు నుంచే తానూ తన కుటుంబం రాజకీయాల్లో ఉన్నామన్న సంజయ్.. రాజకీయాల్లోకి వచ్చాక తన ఆస్తులు తగ్గాయే తప్ప పెరగలేదని స్పష్టం చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా బాబు జన్మదిన వేడుకలు



- కేక్ కటింగ్‌లు, రక్తదాన శిబిరాలు
- దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

**అమరావతి,ఏప్రిల్ 20:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. కేక్ కటింగ్, అన్నదానం, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా కూడా సీఎంకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. చంద్రబాబు జన్మదినం సందర్భంగా అనంతపురంలో సంబరాలు అంబరాన్నంటాయి. టీడీపీ కార్యాలయం లో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ షరీఫ్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్.. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయానికి టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సంబరాలు చేసుకున్నారు. సీఎం పుట్టిన రోజు సందర్భంగా కళ్యాణదుర్గంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.. రక్త దానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. మెగా రక్తదాన శిబిరానికి వేలాదిగా టీడీపీ అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఇప్పటికే ఐదు వేల మందికి పైగా రక్తదానం చేశారు. మెగా రక్తదాన శిబిరంలో ఎన్టీఆర్ ట్రస్ట్, రెడ్ క్రాస్‌తో పాటు పలు జిల్లాలకు చెందిన స్వచ్ఛంద రక్తదాన సంస్థలు పాల్గొన్నాయి. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఏఎంసీ ప్రాంతంలో ఆనం భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి కూటమి పార్టీల నేతలు, శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో ఉండాలని మంత్రి ఆనం కుటుంబసభ్యులు మహాయజ్ఞం నిర్వహించారు. పది వేల మంది మహిళలకు చీరలు, కుట్టు మిషన్ల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా కదిరిలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా కదిరిలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో టీడీపీ నేతలు ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో జీవించాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, టీడీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి నేతలు ఆలయంలో కొబ్బరికాయలు కొట్టారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆర్థిక విధ్వంసం, అరాచకం నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నేత ముఖ్యమంత్రి చంద్రబాబు అని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. భారతదేశ రాజకీయాలు చంద్రబాబు చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉందన్నారు. తెలుగుజాతి రాజకీయాలలో చంద్రబాబు ఒక చరిత్ర అని చెప్పుకొచ్చారు. నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో సీబీఎన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుప్పం ప్రజల దాహార్తి తీర్చిన అపర భగీరథుడు చంద్రబాబు చిత్ర పటానికి మూడువందల బిందెల కృష్ణా జలాలతో మహిళలు అభిషేకం చేశారు. వంద ట్రాక్టర్లతో సీఎం చిత్రాలతో పల్లకీలతో ఊరేగింపు, భారీ బైక్, ఈ సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు పేరుమీద నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్విమ్స్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి.. సుమారు వెయ్యి మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నాలుగు మండలాల్లో పేదలకు అన్న క్యాంటీన్ల ద్వారా ఉచిత భోజనం పంపిణీ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నదానం, రక్తదాన శిబిరాలు, వృద్ధులు, వికలాంగులకు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. తణుకులో సీఎం జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఘనంగా నిర్వహించారు. మహిళలు చే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే. వ్యాపార ఉపాధి కల్పన కోసం 15 మందికి తోపుడు బండ్లు, 8 మందికి ఎగ్ కార్ట్స్‌ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. చంద్రబాబు జన్మదినం సందర్భంగా కాణిపాకం పుణ్యక్షేత్రంలో చైర్మన్ మణి నాయుడు, ఎమ్మెల్యే మురళీమోహన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబుకు నిండు నూరేళ్ల జీవితాన్ని... ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని టీడీపీ నేతలు ప్రార్థించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు, విశాఖపట్నం 44వ వార్డు ఇన్‌ఛార్జ్ కోయిలాడ వెంకటేశ్ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెంలో 500 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు వైభవంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు రక్తదానం చేశారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ రాజశేఖర్.. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఏలూరు టీడీపీ జిల్లా కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకల్లో భాగంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి చంటి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కడప జిల్లా వ్యాప్తంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. టీడీపీ నేతలు జిల్లాలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. హనుమాన్ జంక్షన్‌లో ఆశాజ్యోతి దివ్యాంగుల ఆశ్రమంలో విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు జరిగాయి. హ్యాండిక్యాప్డ్‌లతో కలిసి చలసాని ఆంజనేయులు కేక్ కట్ చేశారు. ఆపై చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు.

మంగళవారం,
ఏప్రిల్ 21, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## దమ్మపేటలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు





**ఉమ్మడి ఖమ్మం, ఏప్రిల్ 20 :**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ నవ్యాంధ్ర నిర్మాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని సృష్టికర్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి అధ్యక్షుడు ఎండి వలీపాషా,కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు,కి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసినారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు చెర్రీ ధర్మారావు,హమాలి వర్కర్స్ అధ్యక్షు భోగి సత్యం,బంధం శ్రీనివాసరావు,సజ్జ అనంత్,చక్రపు ప్రసాదు,షేక్ మౌలాలి,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజా వినతులకు ప్రాధాన్యం

**– తక్షణ పరిష్కారానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాలు**



**కొత్తగూడెం:**ఐ డి ఓ సి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలె క్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీ ంద్రనాథ్‌తో కలిసి ప్రజల నుండి వచ్చిన వినతిపత్రాలు, ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో హాజరైన ప్రజలు తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి వినతిపత్రాన్ని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వెంటనే పరిష్కరించగల అంశాలను అక్కడికక్కడే పరిష్కరించాలని, మిగి లిన సమస్యలను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఫిర్యాదులోని మూల సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని ఆయన ఆదేశించారు.ప్రజలు తమ వినతులను పూర్తి వివరాలతో పాటు అవసరమైన ఆధార పత్రాలతో సమర్పిస్తే పరిష్కార ప్రక్రియ వేగవం తమవుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రతి ఫిర్యాదుకు సమర్థవంతమైన పరిష్కారం అందేలా అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు.ప్రజావాణిలో వచ్చిన కొన్ని దరఖాస్తులు భద్రాచలంలో నివాసముంటున్న జనగాం సుజల అనే ఒంటరి మహిళ తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, తనకు వృద్ధ తల్లిదండ్రులు ఉన్నారని, తెలంగాణ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలో తన కుమారుడు ప్రవీణ్ ప్రణీత్ భూషణ్ అర్హత సాధించలేదని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యల కారణంగా ఇద్దరు పిల్లలను చదివించే పరిస్థితి లేదని తెలుపుతూ,తన కుమారుడికి జిల్లాలోని ఏదైనా గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పించాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం ట్రైబల్ వెల్ఫేర్ ఆర్‌సీఓకు పంపించారు.చర్ల మండలం లింగాపురం గ్రామానికి చెందిన కొంగూరి పల్లవి తాను ఇంటర్మీడియట్ వరకు చదివి, ఎంఫిహెచ్‌డబ్ల్యూ పూర్తి చేసి, ఏఎన్ఎం అప్రెంటిస్ కూడా పూర్తిచేశానని తెలిపారు .తనకు ఏదైనా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్ లేదా అవుట్సోర్సింగ్ విధానంలో ఏఎన్ఎం ఉద్యోగం కల్పించాలని కోరుతూ చేసిన దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి, తగు చర్యల కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి పంపించారు.చర్ల మండలం ఆర్. కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలో నివాసముంటున్న కొమరం భద్రయ్య (తండ్రి: వీరస్వామి) తమకు ఆర్‌ఓఎఫ్‌ఆర్ హక్కు పత్రంతో 4.14 ఎకరాల భూమి ఉన్నదని తెలిపారు. అయితే హక్కు పత్రంలో తన ఫోటో స్థానంలో వేరే వ్యక్తి ఫోటో నమోదైందని, సమస్యను పరిష్కరించి సరిచేయాలని కోరారు. ఈ దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి, తగు చర్యల కోసం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి పంపించారు.పాల్వంచకు చెందిన మంగళగిరి నాగమ్మ (తండ్రి: బుచ్చమ్మ) తమకు సర్వే నెంబర్ 817/36లో భూమి ఉన్నదని, అయితే భూభారతి ఆన్‌లైన్‌లో అది నిషేధిత భూమిగా చూపబడుతోందని తెలిపారు. సమస్యను పరిష్కరించి నిషేధిత భూముల జాబితా నుండి తొలగించాలని కోరారు. ఈ దరఖాస్తును కలెక్టర్ ధరణి అధికారులకు పంపించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామ శివారులో నివాసముంటున్న గుగులోత్ రాందాస్ (తండ్రి: సోమ్లా) తమకు ఉన్న పట్టా భూమిలో చేపల చెరువు నిర్మాణం కోసం మత్స్యశాఖ పథకం కింద ఆర్థిక సహాయం మంజూరు చేయాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం జిల్లా మత్స్యశాఖ అధికారికి పంపించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## 2 వారాల పాటు ఈ గింజలను తినండి.. శరీరంలో ఎన్నో మార్పులు వస్తాయి..



చిన్నగా కనిపించే ఒక సూపర్ ఫుడ్ శరీరంలో కేవలం రెండు వారాల్లో మార్పులు తీసుకురాగలదా? అవును, అది చియా గింజల వల్ల సాధ్యమే. పోషక విలువలతో నిండిన ఈ గింజల్లో ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంట ాయి. పరిమాణంలో చిన్నవైనా, ప్రతిరోజూ తీసుకుంటే ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపిస్తాయి. నిపుణుల ప్రకారం, రోజూ ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్ల చియా గింజలను 14 రోజుల పాటు తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా శక్తి స్థాయిలు పెరగడం, హృదయ ఆరోగ్యం మెరుగుపడడం వంటి ప్రయోజనాలు పొందవచ్చు. వీటిలో ఉన్న అధిక ఫైబర్ గట్ (జీర్ణ వ్యవస్థ)లో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో సహాయ పడు తుంది. అలాగే నీటిని ఎక్కువగా శోషించుకునే గుణం ఉండటం వల్ల ఎక్కువసేపు ఆకలి లేకు ండా ఉంచి రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచ ుతుంది. జీర్ణక్రియ మెరుగు పడేం దుకు..అలాగే జీర్ణక్రియ మెరుగుదల విషయంలో చియా గింజలు ముఖ్య పాత్ర పో షిస్తాయి. ఇవి ద్రవ్యంలో కరిగే ఫైబర్‌ను అధిక ంగా కలిగి ఉండటం వల్ల నీటిని పీల్చుకుని జెల్ రూపంలో మారుతాయి. దీంతో మలబద్ధకం తగ్గి, క్రమబద్ధమైన విసర్జనకు సహాయ పడు తుంది. అంతేకాకుండా, గట్‌లోని మంచి బ్యాక్టీరి యాకు పోషణను అందించి జీర్ణవ ్యవస్థను బలోపేతం చేస్తాయి. అదేవిధంగా హృదయ ఆరోగ్యానికి కూడా చియా గింజలు మేలు చేస్తాయి. వీటిలో ఉన్న ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ద్రవ్యంలో కరిగే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు కలిసి చెడు కొలెస్ట్రాల్ (ఎల్డీఎల్) స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. దీని వల్ల గుండె సంబంధిత సమస్యల ప్రవ ాదం తగ్గుతుంది.షుగర్ లెవల్స్ తగ్గేం దుకు..రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిం చడంలో కూడా ఇవి కీలకంగా పనిచేస్తాయి. చియా గింజలలోని ద్రవ్యంలో కరిగే ఫైబర్ జీర్ణక్రియను నెమ్మది చేస్తుంది. దీంతో కార్బోహైడ్రేట్ల శోషణ ఆలస్యమై, భోజనం తర్వాత రక్తంలో గ్లూకోజ్ ఒక్కసారిగా పెరగకుండా అడ్డుకుంటుంది. ఇక చియా గింజలను రాత్రంతా నానబెట్టి ఉదయం తీసుకోవడం ఉత్తమం. రోజుకు ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్ల చియా గింజలను నీరు లేదా పాలతో కలిపి తీసుకుంటే, వాటి పూర్తి పోషక ప్రయోజనాలను సూచిస్తున్నారు.

# అధికంగా చెమట పట్టడం, ఎక్కువ సేపు ఉండడం.. దేనికి సంకేతం, ఏం చేయాలి..



చెమట పట్టడం శరీరం సహజంగా ఉష్ణోగ్రతను నియంత్రించుకునే విధానం. చర్మంలో ఉన్న స్వేద గ్రంథులు చెమటను ఉత్పత్తి చేస్తాయి. ఇవి శరీరం మొత్తం ఉన్నప్పటికీ నుదురు, చంకలు, అరచేతులు, పాదాలు వంటి భాగాల్లో ఎక్కువగా ఉంటాయి. చెమటలో నీరు మాత్రమే కాకుండా ఉప్పు కూడా ఉంటుంది. చెమట ఆవిరైపోతే చర్మం చల్లబడుతుంది, దీంతో శరీర ఉష్ణోగ్రత సమతుల్యంలో ఉంటుంది. అయితే చెమట కేవలం చల్లబరచడం మాత్రమే కాదు, అది ఆరోగ్యం గురించి కూడా ముఖ్యమైన సంకేతాలు ఇస్తుంది. చెమటను ఒక సైలెంట్ బయోమార్కర్ గా పరిగణిస్తారు. హార్మోన్ అసమతుల్యతల నుంచి మెటబాలిక్, న్యూరాలజికల్ సమస్యల వరకు అనేక గోప్యమైన ఆరోగ్య సమస్యలను ఇది తెలియజేస్తుంది.

మొత్తం శరీరానికి చెమట పడితే..మొత్తం శరీరానికి అధికంగా చెమట పట్టడం (హైపర్‌హైడ్రోసిస్) ఒక హెచ్చరిక సంకేతంగా భావించాలి. చల్లని గదిలో లేదా విశ్రాంతి సమయంలో కూడా చెమట ఎక్కువగా పడితే, అది హైపర్‌థైరాయిడిజం, డయాబెటిస్, ఇన్ఫెక్షన్లు, మెనోపాజ్ లేదా లింఫోమా వంటి వ్యాధుల సూచన అయ్యే చాన్స్ ఉంటుంది. ఇలాంటి చెమట రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తే వైద్యుడిని సంప్రదించడం అవసరం. చేతులు, పాదాలు లేదా ముఖం వంటి నిర్దిష్ట ప్రాంతాల్లో మాత్రమే చెమట రావడం ఫోకల్ హైపర్‌హైడ్రోసిస్ గా పిలుస్తారు. ఇది సాధారణంగా ప్రమాదకరం కాకపోయినా, మానసిక ఒత్తిడి, ఆందోళనలతో సంబంధం ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరిలో హార్మోన్ మార్పులు లేదా కొన్ని మందులు తీసుకోవడం వల్ల కూడా ఇది పెరుగుతుంది. రాత్రిపూట చెమటలు (నైట్ స్వేట్స్) ఒక ముఖ్యమైన సంకేతం. చల్లని వాతావరణంలో కూడా చెమటతో మెళకువ రావడం ట్యూబర్క్యులోసిస్ వంటి ఇన్ఫెక్షన్లు, థైరాయిడ్ సమస్యలు, మెనోపాజ్, లింఫోమా వంటి వ్యాధులను సూచించే అవకాశాలు ఉంటాయి. ఇది బరువు తగ్గడం, అలసట, జ్వరం వంటి లక్షణాలతో ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు.తక్కువ చెమట పడితే..కొంతమందికి చెమట తక్కువగా పడుతుంది (అన్హైడ్రోసిస్). ఇది నరాల దెబ్బతినడం, చర్మ వ్యాధులు లేదా జన్యుపరమైన సమస్యల వల్ల అయ్యే అవకాశాలు ఉంటాయి. చెమట తక్కువగా పడితే శరీరం చల్లబడలేక హీట్ ఎగ్జాస్షన్, హీట్ స్ట్రోక్ ప్రమాదం పెరుగుతుంది. చెమట చాలా ఉప్పుగా ఉండటం లేదా చర్మంపై తెల్లటి మచ్చలు ఏర్పడటం అధిక ఎలక్ట్రోలైట్ నష్టాన్ని సూచిస్తుంది. ఎక్కువసేపు చెమట పట్టే వారు సోడియం లోపం (హైపోనాట్రేమియా) ప్రమాదంలో ఉంటారు. చెమట పట్టడం, గుండె వేగంగా కొట్టుకోవడం (పాల్పిటేషన్స్), ముఖం ఎర్రబడటం వంటి లక్షణాలు హార్మోన్ లేదా రక్తనాళ సమస్యలను సూచిస్తాయి. ఫియోక్రోమోసైటోమా వంటి అరుదైన ట్యూమర్లు లేదా హైపర్‌థైరాయిడిజం ఈ లక్షణాలకు కారణం అవుతాయి. ఇవి సాధారణంగా అధిక రక్తపోటు, తలనొప్పి, బరువు తగ్గడం వంటి లక్షణాలతో కూడి ఉంటాయి. చెమట వాసనలో మార్పులు కూడా అనారోగ్య సంకేతాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. అసాధారణమైన, గట్టిగా ఉండే వాసన మెటబాలిక్ లేదా హార్మోనల్ మార్పులను సూచిస్తుంది. డయాబెటిస్ లేదా కిడ్నీ వ్యాధుల్లో లోహం లేదా అమోనియా వాసనలా అనిపిస్తుంది. కొన్ని మందులు లేదా ఇన్ఫెక్షన్లు కూడా చెమట వాసనను మారుస్తాయి. చెమటను నిర్లక్ష్యం చేయకుండా, దాని విధానంలో మార్పులను గమనించడం ద్వారా ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించవచ్చు. అవసరమైతే వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

# వీధిపోటు ఉన్న ఇంట్లో అద్దెకు ఉండొచ్చా? వీధిపోటు ఇల్లు కొనొచ్చా

వాస్తు శాస్త్రం ప్రకారం వీధిపోటు అనేది అత్యంత శక్తివంతమైన అంశం. ఇది ఒక ఇంటికి అపారమైన అదృష్టాన్ని ఇవ్వగలదు లేదంటే తీవ్రమైన కష్టాలను కూడా ఇవ్వగలదు. వీధిపోటు ఉన్న ఇంటిని కొనుగోలు చేద్దామా? వద్దా? అని కొందరు, అటువంటి ఇంట్లో అద్దెకు ఉండొచ్చా? అనే విషయంలో మరికొందరు డైలమాలో ఉంటారు. దానికి సంబంధించిన వాస్తు నియమాలు తెలుసుకుందాం.వీధి పోటు అంటే ఏమిటి?ఒక వీధి లేదా రోడ్డు నేరుగా వచ్చి ఇంటి గోడకు లేదా గేటుకు తగిలినట్లు ఉండటాన్ని 'వీధిపోటు' అంటారు.ఇది ఆ ఇంటిపైకి ప్రాణశక్తిని వేగంగా పంపిస్తుంది.ఆ శక్తి సానుకూలమా? ప్రతికూలమా? అనేదిఅది ఏ దిశ నుంచి వస్తోంది? అనే దానిపై ఆధారపడి ఉంటుంది.అద్దెకు ఉండొచ్చా?అద్దె ఇంటికైనా సరే, వాస్తు ప్రభావం అక్కడ నివసించే వారిపై కచ్చితంగా పడుతుంది.ఉత్తర-వాయువ్యం, తూర్పు-ఈశాన్యం, ఉత్తర-ఈశాన్యం దిశల నుంచి వీధిపోటు ఉంటే అది చాలా మంచిది.అటువంటి ఇంట్లో అద్దెకు ఉంటే ఆర్థికంగా పైకెదుగుతారు. పదవీ లాభం ఉంటుంది.దక్షిణం, పడమర లేదా నైరుతి దిశల నుంచి వీధిపోటు ఉంటే అద్దెకు ఉండకపోవడమే మంచిది.

ఇది ఆరోగ్య సమస్యలు, మనశ్శాంతి లోపించడానికి




కారణమవుతుంది.

వీధి పోటు ఇల్లు కొనొచ్చా?ఇల్లు కొనడం అనేది జీవితకాల నిర్ణయం కాబట్టి, వీధి పోటు విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.తూర్పు – ఈశాన్యం అయితే ఐశ్వర్యం, కీర్తిఉత్తర – ఈశాన్యం అయితేవ్యాపార అభివృద్ధి, సుఖం

దక్షిణ – ఆగ్నేయం మధ్యస్థ ఫలితాలు ఇస్తుంది.ఈ విషయంలో ఆలోచించి కొనాలి.

పడమర – వాయువ్యం అయితే పేరు ప్రఖ్యాతులు వస్తాయి.నైరుతి అయితే ప్రమాదాలు, భారీ నష్టాలు కలుగుతాయి. అస్సలు కొనొద్దు.ఉత్తర – వాయువ్యం అయితే అస్థిరత, కోర్టు కేసులు వెంటాడతాయి.

వీధిపోటు కేవలం దిశపైనే కాకుండా, రోడ్డు వెడల్పు, ఇంటి ఎత్తుపై కూడా ఆధారపడి ఉంటుంది.

సిద్ధాంతిని సంప్రదించడం ఉత్తమం.ఒకవేళ అశుభ వీధిపోటు ఉంటే దానికి అద్దాలు అమర్చడం,

గోడ ఎత్తు పెంచడం లేదా గేటు దిశ మార్చడం వంటి పరిహారాలు చేయవచ్చు.

కానీ ఇల్లు కొనే ముందే ఇవి సాధ్యమా? కాదా? అని చూసుకోవాలి.

అశుభ వీధిపోటు ఉన్న ఇళ్లను భవిష్యత్తులో అమ్మడం కష్ అవుతుంది.

ఈశాన్య వీధిపోటు ఉన్న ఇల్లు రాజయోగాన్ని ఇస్తుంది.

## ఇల్లందు కోరగుట్ట 5 ఎకరాల భూమి కబ్జా

**– భూ కబ్జాదారులపై చర్య తీసుకోవాలని వినతి పత్రం అందజేసిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈసం నరసింహారావు**



ఇల్లందు న్యూస్ :- ఇల్లందు మండలం సుదిమల్ల గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 578 కోరగుట్ట ప్రక్కన ఉన్న వైటిసి బిల్డింగ్ గర్ల్స్ ఎస్ఎంఎస్ హాస్టల్ వెనుకాల ఉన్న ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిలో సమాధి నిర్మించి ఓంకార క్షేత్రమని పేరు పెట్టి కబ్జా చేసి వాడుకుంటున్నారని కొత్తగూడెం వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ఈ స్థలాన్ని పరిశీలన చేసి భూమిలేని నిరుపేదలు, ఆదివాసి బిడ్డలకు ఇళ్ల స్థలాలను ఇవ్వాలని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈసం నరసింహారావు స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో సోమవారం ఎమ్మార్వో సూర్యప్రకాశరావును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వన్నాఫ్ 70 చట్టానికి విరుద్ధంగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అందులో యోగా చేసే చనిపోయిన వ్యక్తి సమాధిని అక్కడ కట్టి దానికి ఓంకార క్షేత్రం అని పేరు పెట్టి సమాధిని గుడిలో నిర్మించి చుట్టుపక్కల ఐదు ఎకరాల భూమిని కబ్జా చేశారని ఆయన తెలిపారు. ఈ భూమిపై విచారణ జరిపి ప్రభుత్వం స్వాధీన పరుచుకొని నిరుపేదలైన ఇల్లు లేని గిరిజనులకు దళితులకు పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని భూములను కబ్జా చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఏప్రిల్ 23,24,25 తేదీలలో కొత్తగూడెం లో జరిగే తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

**– సిపిఎం రాష్ట్ర నేత ఏజే రమేష్**



ఇల్లందు న్యూస్:- ఏప్రిల్ 23, 24,25 తేదీలలో కొత్తగూడెంలో జరిగే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, మహిళా బిల్లుకు డిలిమిటేషన్కు లింకుపెట్టి మహిళ పట్ల బిజెపి తనకున్న కపట ప్రేమను గుర్తించిన మహిళ లోకం ఓటుతో బుద్ధి చెప్పాలని సిపిఎం రాష్ట్ర నేత ఏజే రమేష్ విజ్ఞప్తి చేశారు. స్థానిక ఏలూరి భవన్లో సిపిఎం మండల కమిటీ షేక్ ఖాదర్ అధ్యక్షతన సోమవారం జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర నేత ఏజే రమేష్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం 3 వ మహాసభలు ఈ నెల 23,24,25 తేదీలలో కొత్తగూడెం క్లబ్ లో జరగనున్నట్లు ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్తు లో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రణాళిక ను రూపొందించుకొని దాని అమలు కోసం ప్రభుత్వం పై వత్తిడి తెస్తోందనీ ఆదిశగా రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే కాకలు తీరిన రైతు నేతలు 3రోజులు మేధో మదనం జరుపనున్నారని ఆయన అన్నారు. అధికారం లో ఉన్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును గతం లోనే పార్లమెంటు లో ఆమోదింప చేసుకున్నారని, మళ్ళీ ఇపుడు మహిళా రిజర్వేషన్ బిల్లు అంటూ దాంతోపాటు దక్షణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే విధంగా డీ లిమిటేషన్ బిల్లు కూడా పెట్టడం సరికాదని, మహిళా బిల్లు పాతపద్ధతి లోనే అమలు చేయాలని,దానికి ప్రతిపక్షాలు సంపూర్ణంగా మద్దతు ఇచ్చాయని నేడు కూడా మద్దతు ఇవ్వడానికి అభ్యంతరం లేదని విపక్షాలు చెబుతున్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా లు చర్చను పక్క ధోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, సుల్తానా,మాదారపు వెంకటేశ్వర్లు సర్వన్ కుమార్,సంధ్య,
వెంకటమ్మ, మరియా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి

**– పాఠశాలలు, వసతి గృహాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి**

**– గిరివాణి, ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి**

**– జిల్లా కలెక్టర్,ఐటీడీఏ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్**



ఏటూరునాగారం :విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, పాఠశాలలు, వసతి గృహాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, గిరివాణి, ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో ప్రజావాణి – గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను స్వయంగా కలెక్టర్‌కు అందించారు. జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమానికి 96, ప్రజావాణి కార్యక్రమానికి 26, మొత్తం 122 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులు పాఠశాలలు, వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం వాటిని పర్యవేక్షించి, క్షేత్రస్థాయి పరిస్థితులపై సమగ్ర నివేదికను రూపొందించాలని సూచించారు. వంటశాల, స్టోర్ రూమ్, క్యాంపస్ పరిసరాలు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి లాంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను వెంటనే అందించాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి, ఏపీవో వసంతరావు, ఆర్డీఓ వెంకటేష్, డీడీ జనార్ధన్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ, ఐటీడీఏ ఏఓ, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య భారతాన్ని నిర్మిద్దాం: ఇల్లందులో చైతన్యవంతంగా సాగిన 'పోషక పక్వాడ'

**– కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ ఆధ్వర్యంలో(పోషక పక్వాడ) బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు**





ఇల్లెందు న్యూస్:- ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో అవార్డు కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ ఆధ్వర్యంలో "పోషక పక్వాడ" కార్యక్రమానికి ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.
నేటి బాలలే రేపటి పౌరులని వారు శారీరకంగా, మానసిక దృఢత్వంతో ఎదిగినప్పుడే దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్మిత్ర డానియల్ అన్నారు. ఈ ఆశయ సాధనలో భాగంగా ఇల్లందు పట్టణంలోని 16,వ వార్డులో 'పోషక పక్వాడ', బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర ముఖ్య అతిథిగా హాజరై, క్షేత్రస్థాయిలో ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు.
?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర తోపాటు కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి లు మాట్లాడుతూ, సమాజంలో రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలు నిశ్శబ్ద శత్రువులని అభివర్ణించారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తాము తీసుకునే ఆహారం పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. "కేవలం కడుపు నింపుకోవడమే ఆహారం కాదని,శరీరానికి అవసరమైన విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజ లవణాలు కలిగిన సమతుల్య ఆహారం తీసుకోవడమే అసలైన పోషకాహారం" అని వారు మహిళలకు వివరించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న బలవర్ధకమైన ఆహారాన్ని, ఇతర సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం ఒక ప్రభుత్వ వేడుకగా కాకుండా, ప్రజల ఆలోచనా దృక్పథంలో మార్పు తేవాలన్నది ప్రధాన ఉద్దేశమన్నారు. గర్భిణులు సరైన పోషకాలు తీసుకోకపోతే, అది పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై జీవితకాల ప్రభావం చూపుతు ందన్నారు. మారుతున్న జీవనశైలిలో జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి, స్థానికంగా లభించే ఆకుకూరలు, పప్పుధాన్యాలు, పండ్లను స్వీకరించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చని తెలిపారు. ప్రజాప్రతినిధులు స్వయంగా వార్డుల్లో పర్యటిస్తూ ఇలాంటి చైతన్యాన్ని తీసుకురావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేసారు. అధికారుల సమన్వయంతో సాగిన ఈ కార్యక్రమం, ఆరోగ్యకరమైన సమాజ స్థాపనకు ఒక బలమైన పునాదిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు అని పేర్కొన్నారు.
అంగన్వాడి కేంద్రంలో చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర సమక్షంలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. 12 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీకి చైర్మన్గా కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ ను ఎన్నుకున్నారు. అనంతరం మున్సిపల్ ఛైర్పర్శన్ కు కౌన్సిలర్ కి సన్మానం చేశారు.
?ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ నీరుడు ఉపేంద్ర,అంగన్‌వాడీ సూపర్వైజర్ రోహిణి, టీచర్స్ ధనలక్ష్మి, రత్నకుమారి, మాధవి, తార ఆయాలు సీతారత్నం, అరుణ కుమారి, వార్డు పెద్దలు ఖాదర్, వాసుదేవ్, యూత్ మంచాల ఉదయ్, ఏర్పుల సంతోష్, చిన్ని,కమల్,బాబీ, చంటి, నవతేజ,స్థానిక మహిళలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఇల్లందులో ఘనంగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

**– రాజనీతిజ్ఞుడు పరిపాలన సమర్థుడు చంద్రబాబు నాయుడు.**

**– పుట్టినరోజు వేడుకలలో ముద్రగడ వంశీ ఉద్ఘాటన**





ఇల్లందు న్యూస్:-పరిణితి చెందిన రాజ నీతిజ్ఞుడు పరిపాలన సమర్థుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ పుట్టినరోజు వేడుకలను ఇల్లందు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు, స్థానిక ప్రజలకు మిఠాయిలను పంచారు, తొలుత చంద్రబాబు నాయుడు నిండా నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని స్థానిక ప్రముఖ శివాలయం లో ముద్రగడ వంశీ బృందం ప్రత్యేక పూజలు చేశారు.
ఈ సందర్భంగాతెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ మాట్లాడుతూ 76 సంవత్సరంలో అడ గుపెడుతున్న నారా చంద్రబాబునాయుడు ఆయు రారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామని 28 ఏళ్ల కే మంత్రిగా ,9 సంవత్సరాల 9 నెలలు ముఖ్యమంత్రిగా13 సంవత్సరాలు ప్రతిపక్షనేతగా సేవలందించిన చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఉమ్మడి రాష్ట్రాన్ని
ఎంతో ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో 60 శాతం ఆదాయంతో హైదరాబాద్ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది చంద్రబాబునాయుడని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎంతో గర్వంగా చెప్పుకుంటున్నామన్నారు.
ఆనాడు హైదరాబాదును ప్రపంచ పటంలో నిలిపిన ఘనత చంద్రబాబు నాయుడు కు దక్కుతుందని ఎన్నో అంతర్జాతీయ కంపెనీలు హైదరాబాదుకు తీసుకురావడంలో చంద్రబాబు నాయుడి కృషి పాత్ర కీలకమని వారు తెలియజేశారు. ఎంతో ఓర్పుతో నేర్పుతో నేటి రాజకీయ నాయకులకు ఆయన ఎంతో ఆదర్శమని అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ఎంతో క్రమశిక్షణతో ముందుకు సాగుతారని తెలిపారు. రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో పది సంవత్సరాలు పార్టీ అధికారంలోకి వస్తుందని నారా చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి అవుతారని ఈ సందర్భంగా వారు అన్నారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్యామ్ తీవరి, దాసరి గోపాలకృష్ణ,చిలిమల బాబు,
రవి, దేవరకొండ నవీన్, కామ
ప్రణయ్, సందీప్ తదితరులు
పాల్గొన్నారు.


# పీసీవోఎస్ సమస్య లక్షణాలు ఇవే.. చిన్న చిన్న మార్పులు చేసుకుంటే తగ్గించుకోవచ్చు..

నేటి కాలంలో చాలా మంది మహిళలను వేధిస్తున్న అనారోగ్య సమస్యలల్లో పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీఓఎస్) ఒకటి. చిన్న చిన్న లక్షణాలతోనే ఇది మొదలవుతుంది. నెలసరి క్రమంగా లేకపోవడం, అకస్మాత్తుగా బరువు మార్పులు, తగ్గని మొటిమలు వంటి వాటిని పీసీవోఎస్ సంకేతాలుగా చెప్పవచ్చు. యుక్త వయస్సులో ఉన్న మహిళలను ఎక్కువగా ప్రభావితం చేసే ఈ హార్మోన్ల సమస్య కేవలం శారీరక లక్షణాలకే పరిమితం కాదు. మూడ్, శక్తి స్థాయిలు, దీర్ఘకాలిక ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతుంది. దీంతో రోజువారీ జీవితం అనిశ్చితంగా అనిపిస్తుంది. సాధారణంగా పీసీఓఎస్ అనేది అసమాన నెలసరి, అధిక ఆండ్రోజెన్ (పురుష హార్మోన్) స్థాయిలు, అలాగే అండాశయాల్లో చిన్న ద్రవంతో నిండిన సిస్టులు ఏర్పడటం వంటి లక్షణాలతో నిర్ధారణ అవుతుంది. ఇది వంధ్యత్వానికి ప్రధాన కారణాలలో ఒకటిగా భావించినప్పటికీ, జీవనశైలి మార్పులు, సరైన ఆహారపు అలవాట్లతో నియంత్రించవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.హార్మోన్లు, మెటబాలిక్ అసమతుల్యత వల్లే.పీసీఓఎస్ ఒకే సమస్య కాదని, ఇది హార్మోన్ల, మెటబాలిక్ అసమతుల్యతల సమ్మేళనమని, సరైన ఆహారం ప్రతి లక్షణాన్ని సమర్థంగా నియంత్రించడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రోజువారీ ఆహారంలో చేర్చుకోవాల్సిన కొన్ని పదార్థాలుపీసీఓఎస్ నియంత్రణలో సహాయపడతాయని నిపుణులు తెలియజేస్తున్నారు. ముఖంపై అనవసర రోమాల కోసం స్పియర్‌మింట్ టీ ఉపయోగకరం. రోజుకు ఒక కప్పు స్పియర్‌మింట్ టీ తీసుకోవడం ద్వారా అధిక ఆండ్రోజెన్ స్థాయిలు తగ్గి, ముఖంపై రోమాల పెరుగుదల క్రమంగా తగ్గుతుంది. అలాగే రక్తంలో చక్కెర నియంత్రణకు దాల్చిన చెక్క ఉపయోగపడుతుంది. రోజుకు అర టీస్పూన్ దాల్చిన చెక్క తీసుకోవడం ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. దీంతో బ్లడ్ షుగర్ నియంత్రణ మెరుగై, కొవ్వు నిల్వ తగ్గుతుంది. అదే విధంగా ఉబ్బరం తగ్గించడానికి అల్లం ఉపయోగకరం. రోజుకు ఒకటిన్నర ఇంచుల అల్లం తీసుకోవడం వల్ల గ్యాస్, ఉబ్బరం తగ్గి, జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది గట్ మోటిలిటీని (జీర్ణ



వ్యవస్థ పనితీరు) కూడా మెరుగుపరుస్తుంది.
గుమ్మడి గింజలు, బెర్రీలు..ఇక అసమాన అండోత్పత్తి సమస్యకు గుమ్మడి గింజలు సహాయపడతాయి. ఇవి జింక్‌ను సమృద్ధిగా కలిగి ఉండి అండోత్పత్తి, హార్మోన్ల సమతుల్యతకు మద్దతు ఇస్తాయి. అలాగే మొటిమల నియంత్రణకు పసుపు ఉపయోగపడుతుంది. రోజుకు అరకప్పు టీస్పూన్ పసుపు తీసుకోవడం వల్ల దీని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు మొటిమలను తగ్గించి చర్మాన్ని శాంతింపజేస్తాయి. దీర్ఘకాలిక వాపు తగ్గించడానికి బెర్రీలు సహాయపడతాయి. రోజుకు అర కప్పు బెర్రీలు తీసుకోవడం వల్ల శరీరంలో ఉన్న అంతర్గత ఇన్‌ఫ్లమేషన్ (వాపు) తగ్గుతుంది.పీసీఓఎస్ నియంత్రణలో నిరంతర జీవనశైలి మార్పులే కీలకమని నిపుణులు పేర్కొం టున్నారు. తీవ్రమైన డైట్స్ కంటే చిన్న చిన్న మార్పులను క్రమంగా పాటించడం ఉత్తమ ఫలితాలను ఇస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

# శ్రేయస్ అయ్యర్‌కు ప్రమోషన్!




పంజాబ్ కింగ్స్ ) కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) భారీ ప్రమోషన్ ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ అటు కెప్టెన్‌గా.. ఇటు ఆటగాడిగా అద్భుత ప్రదర్శన క న బ ర ు స్తు ం డ ట ం తో టీమిండియా టీ20 సారథ్య బాధ్యతలు అప్పగించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన వెంటనే టీమిండియా టీ20 సిరీస్ కోసం ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనకు శ్రేయస్ అయ్యర్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు బీసీసీఐ వర్గాలు మీడియాకు తెలిపాయి. మూడు వేర్వేరు ఐపీఎల్ ఫ్రాంచైజీలను ఫైనల్స్‌కు చేర్చిన ఏకైక కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ రికార్డ్ సాధించిన సంగతి తెలిసిందే. కెప్టెన్‌గానే కాకుండా బ్యాటర్‌గానూ అయ్యర్ సత్తా చాటుతున్నాడు. అతని సారథ్యంలో పంజాబ్ కింగ్స్ సరికొత్త చరిత్రను లిఖించింది. ఐపీఎల్ చరిత్రలోనే తొలి 6 మ్యాచ్‌ల్లో ఓటమెరుగని జట్టుగా పంజాబ్ నిలిచింది. ఈ ప్రదర్శన నేపథ్యంలోనే అయ్యర్‌కు టీమిండియా టీ20 కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమవుతోంది. మరోవైపు ప్రస్తుత టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గతేడాదిగా పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. దాంతో అయ్యర్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించాలని అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు. వచ్చే ఏడాది టీమిండియాకు బిజీ షెడ్యూల్ ఉంది. వన్డే ప్రపంచకప్ 2027తో పాటు ఆసియా గేమ్స్, భారత్-వెస్టిండీస్ టీ20 సిరీస్‌లు ఏకకాలంలో జరగనున్నాయి. దాంతో రెండు వేర్వేరు టీ20 టీమ్స్‌ను సిద్ధం చేయాలనే యోచనలో బీసీసీఐ ఉంది. ఈ క్రమంలోనే చాలా మంది ఆటగాళ్లకు భారత జట్టు తరఫున అరంగేట్రం చేసే అవకాశం లభించనుంది. మరోవైపు సూర్యకుమార్ యాదవ్ వయస్సు పెరుగుతుండటంతో పాటు భవిష్యత్తు అవసరాల కోసం మరొక కెప్టెన్‌ను సిద్ధం చేసుకోవడానికి కూడా ఇదే మంచి అవకాశమని బీసీసీఐ భావిస్తోంది. ఆసియా గేమ్స్, భారత్ వర్సెస్ వెస్టిండీస్ టీ20 సిరీస్ ఒకే సమయంలో జరగనున్నాయి. అందుకే రెండు వేర్వేరు టీ20 జట్లు ఆడేలా మేం ప్రణాళికలు సిద్ధం చేయాలి. అంతర్జాతీయ మ్యాచ్‌ల కోసం ఇప్పటి నుంచే 30-35 మంది క్రికెటర్ల బృందాన్ని అందుబాటులో ఉంచుకోవడం ముఖ్యం. అప్‌కమింగ్ ఐర్లాండ్ టూర్‌తో పాటు యూకే పర్యటనలకు సాధారణంగా వెళ్లే దానికంటే ఎక్కువ మంది ఆటగాళ్లను ఎంపిక చేస్తాం. ఇదే విధానం ఆసియా క్రీడలకు కూడా కొనసాగుతుంది.'అని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపాడు. టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీతో పాటు ప్రియాంశ్ ఆర్య, అనుకుల్ రాయ్, శశాంక్ సింగ్, అంగ్‌క్రిష్ రఘు వంశీలకు టీమిండియా తరఫున ఆడే అవకాశం దక్కనుంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో ఈ ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నారు.

# సునీల్ నరైన్‌ను ఉతికేశాడు




ఐపీఎల్ 2026 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న 15 ఏళ్ల యువ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ అరాచకం సృష్టిస్తున్నాడు. తాజాగా కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఈ యువ సంచలనం సృష్టించిన రికార్డు ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్ అయింది. కేవలం 28 బంతుల్లో 46 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీ.. దిగ్గజ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు కూడా సాధ్యం కాని రీతిలో సునీల్ నరైన్‌ను ఉతికేశాడు.సాధారణంగా ఐపీఎల్‌లో సునీల్ నరైన్ బౌలింగ్‌ను ఎదుర్కోవాలంటే ప్రపంచ స్థాయి బ్యాటర్లు కూడా వణికిపోతుంటారు. విరాట్ కోహ్లీ 17 ఇన్నింగ్స్‌ల్లో, రోహిత్ శర్మ 22 ఇన్నింగ్స్‌ల్లో సునీల్ నరైన్ బౌలింగ్‌లో కేవలం రెండేసి సిక్సర్లు మాత్రమే కొట్టగలిగారు. కానీ 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ తన కెరీర్లో సునీల్ నరైన్‌ను ఎదుర్కొన్న మొదటి ఇన్నింగ్స్‌లోనే.. అది కూడా ఎదుర్కొన్న రెండో బంతికే భారీ సిక్సర్ బాదాడు. దిగ్గజాలకు ఏళ్ల సమయం పట్టిన పనిని.. ఈ 15 ఏళ్ల కుర్రాడు సెకన్ల వ్యవధిలో పూర్తి చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.వైభవ్ సూర్యవంశీ తన ముందు ఎంతటి బౌలర్ ఉన్నా సరే.. ఎదుర్కొన్న మొదటి బంతికే బౌండరీ బాదడం అతడి స్టైల్. ఇప్పటికే జస్ప్రీత్ బుమ్రా, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, మహ్మద్ సిరాజ్ వంటి అంతర్జాతీయ స్టార్లు వేసిన తొలి బంతినే ఫోర్ లేదా సిక్సర్‌గా మలచి తన భయం లేని తత్వాన్ని చాటుకున్నాడు.

# రహానే ఖాతాలో చెత్త రికార్డు..




అజింక్య రహానే సారథ్యంలోని కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ 2026లో ఎట్టకేలకు తమ మొదటి విజయాన్ని నమోదు చేసింది. ఆదివారం రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన 156 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కేకేఆర్ కెప్టెన్ రహానే, టిమ్ సీఫెర్ట్ రూపంలో ఇద్దరు ఓపెనర్లు ఖాతా కూడా తెరవలేకపోయారు. 85 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కోల్‌కతా కష్టాల్లో పడింది. అయితే రింకూ సింగ్ హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్ కోల్‌కతాను ఓడిపోయే మ్యాచ్‌లో గెలిపించి తొలి విజయాన్ని అందించింది. కానీ ఈ మ్యాచ్‌లో రహానే పేరిట ఒక దారుణమైన రికార్డు నమోదైంది. ఓవైపు జట్టు వరుస ఓటములు, మరోవైపు బ్యాటర్‌గా సైతం రహానే విఫలం కావడం విమర్శలకు దారితీస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ అజింక్యా రహానే ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సార్లు డకౌట్ అయిన ఓపెనర్‌గా నిలిచాడు. రహానే ఇప్పటి వరకు మొత్తం 12 సార్లు డక్ అవుట్ అయ్యారు. దీనికి ముందు మ్యాచ్‌లో ఆయన 11 సార్లు ఓపెనర్‌గా సున్నాకే అవుట్ అయి, పార్థివ్ పటేల్ రికార్డును సమం చేశారు. రాజస్తాన్‌తో మ్యాచ్‌లో డకౌట్‌తో అత్యధిక డకౌట్లు అయిన ఓపెనర్‌గా చెత్త రికార్డును రహానే మూటకట్టుకున్నాడు. అజింక్యా రహానే ఈ ఐపీఎల్ తొలి మ్యాచ్‌లో 67 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడినా ఆ మ్యాచ్‌లో కోల్‌కతా ఓడిపోయింది. ఆ తర్వాత ఆడిన 6 ఇన్నింగ్స్‌లలో 4 సార్లు రహానే రెండంకెల స్కోరును కూడా అందుకోలేకపోయాడు. రాజస్థాన్ కంటే ముందు గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా రహానే ఖాతా తెవరకుండానే సున్నాకే అవుట్ అయ్యాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు జరిగిన 7 మ్యాచ్‌ల్లో రహానే 152 పరుగులు చేశారు. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ కేవలం 155 పరుగులు మాత్రమే చేసింది. . వరుణ్ చక్రవర్తి 4 ఓవర్లలో కేవలం 14 పరుగులిచ్చి 3 వికెట్లు తీయగా, కార్తీక్ త్యాగి 4 ఓవర్లలో 22 పరుగులిచ్చి 3 వికెట్లతో రాణించాడు. సునీల్ నరైన్ 2 వికెట్లు పడగొట్టాడు. టార్గెట్ ఛేదించే క్రమంలో కేకేఆర్ ఆరంభం చాలా దారుణంగా సాగింది. మొదటి ఓవర్‌లో టిమ్ సీఫెర్ట్ (0), రెండో ఓవర్‌లో అజింక్యా రహానే (0) డకౌట్ అయ్యారు. ఆ తర్వాత ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన అంగ్‌క్రిష్ రఘువంశీ (10) కూడా తక్కువ స్కోరుకే వికెట్ సమర్పించుకున్నాడు. కామెరూన్ గ్రీన్ (27), రోవ్‌మన్ పావెల్ (23) ఆదుకునే ప్రయత్నం చేశారు. రమణ్‌దీప్ సింగ్ (10) కూడా త్వరగానే అవుటయ్యాడు. 13.3 ఓవర్లలో జట్టు 6వ వికెట్ కోల్పోయినప్పుడు స్కోరు 85 పరుగులు మాత్రమే. దాంతో కోల్‌కతా జట్టుకు రమో ఓటమి తప్పదని అంతా అనుకున్నారు. అప్పుడు రింకూ సింగ్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్ది ఓడిపోయే స్థితిలో ఉన్న మ్యాచ్‌ను గెలిపించి కేకేఆర్ కు తొలి విజయాన్ని అందించాడు. రింకూ 34 బంతుల్లో 2 సిక్సర్లు, 5 ఫోర్ల సాయంతో 53 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అనుకూల్ రాయ్ అతడికి సహకరిస్తూ 16 బంతుల్లో 29 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దాంతో ఉత్కంఠపోరులో కేకేఆర్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

# అర్ష్‌దీప్ సింగ్‌ను హగ్ చేసుకున్న ప్రీతి జింటా






ఐపీఎల్ 2026 సీజన్లో పంజాబ్ కింగ్స్ జట్టు అద్భుతమైన ప్రదర్శనతో దూసుకుపోతోంది. తాజాగా లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ విజయం సాధించింది. ఈ విజయం తర్వాత మైదానంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పంజాబ్ కింగ్స్ స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్, ఆ జట్టు సహ యజమాని ప్రీతి జింటా మధ్య జరిగిన ఓ ఆత్మీయ సంభాషణకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మ్యాచ్ ముగిసిన వెంటనే మైదానంలో వచ్చిన ప్రీతి జింటా.. తన జట్టు ఆటగాళ్లను అభినందిస్తూ ఉత్సాహపరిచారు. ఈక్రమంలో అర్ష్‌దీప్ సింగ్‌ను చూసిన ప్రీతి.. తన సంతోషాన్ని ఆపుకోలేక అతడిని ఆత్మీయంగా కౌగిలించుకున్నారు. ఈ తరుణంలో అర్ష్ దీప్ సింగ్ ఎగిరి గంతేయడంతో అక్కడ ఉన్న జట్టు సభ్యులతో పాటు ప్రీతి జింటా కూడా ఆశ్చర్యపోయింది. అర్ష్‌దీప్ కూడా తన యజమాని అభినందనలకు ఎంతో ఉత్సాహంగా స్పందించినట్లు తెలుస్తోంది. వీరిద్దరి మధ్య ఉన్న ఈ అనుబంధం, గౌరవం చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా ఈ వీడియోలో పంజాబ్ కింగ్స్ జట్టు సభ్యులందరూ కలిసి విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవడం కనిపిస్తోంది. అర్ష్‌దీప్ సింగ్ తనదైన శైలిలో చిందులు వేస్తూ, చేతులెత్తి గెలుపు కేకలు వేస్తూ కెమెరాకు చిక్కాడు. పంజాబ్ జట్టు యాజమాన్యం, ఆటగాళ్ల మధ్య ఉన్న ఈ స్నేహపూర్వక వాతావరణమే వారి విజయాల రహస్యమని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతున్న పంజాబ్ కింగ్స్.. ఇదే ఊపుతో ముందుకు సాగాలని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రీతి జింటా తన జట్టుకు అందించే నైతిక మద్దతు, ఆటగాళ్లలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపుతోందని ఈ వైరల్ వీడియో ద్వారా మరోసారి స్పష్టమైంది.

# రియాన్ పరాగ్ బుర్ర లేని ఆలోచనలు

## టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్




రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్‌పై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. రాజస్థాన్ జట్టు వరుస పరాజయాలతో సతమతమవుతున్న తరుణంలో ఆ జట్టు కెప్టెన్ నిర్ణయాలపై అశ్విన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. గత రెండు మ్యాచ్‌ల్లో రాజస్థాన్ ఓటమికి రియాన్ పరాగ్ అనుసరించిన వ్యూహాలే కారణమని అశ్విన్ విశ్లేషించాడు. ముఖ్యంగా జట్టులో స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాను రియాన్ పరాగ్ వినియోగించుకుంటున్న తీరును ఆయన తప్పుబట్టాడు. జడేజా వంటి ప్రపంచ స్థాయి బౌలర్‌పై కెప్టెన్‌కు నమ్మకం లేకపోవడం రాజస్థాన్ పాలిట శాపంగా మారిందని అశ్విన్ పేర్కొన్నాడు. కేకేఆర్‌తో జరిగిన మ్యాచ్‌లో రవీంద్ర జడేజా తన బౌలింగ్ నైపుణ్యాన్ని మరోసారి నిరూపించుకున్నాడు. కేవలం 3 ఓవర్లలో 8 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టును కట్టడి చేశాడు. రవీంద్ర జడేజా అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ.. అతనికి తన కోటాలోని నాలుగో ఓవర్ వేసే అవకాశం ఇవ్వకపోవడం అశ్విన్‌ను ఆశ్చర్యపరిచింది. క్రీజులో ఇద్దరు ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉన్నారనే కారణంతో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ అయిన రవీంద్ర జడేజాను పక్కన పెట్టడం రియాన్ పరాగ్ చేసిన అతిపెద్ద తప్పు అని అశ్విన్ విమర్శించాడు. "డేటా, గణాంకాలను చూడటం మంచిదే కానీ, మ్యాచ్ పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకోవాలి. జడేజా ఇప్పటికే అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నప్పుడు, కేవలం బ్యాటర్లు ఎడమచేతి వాటం వారనే ఒకే ఒక్క కారణంతో అతనికి బౌలింగ్ ఇవ్వకపోవడం పరాగ్ అపరిపక్వతను సూచిస్తుంది. జడేజా కంటే తానూ లేదా రవి బిష్ణోయ్ మెరుగ్గా బౌలింగ్ చేయగలనని పరాగ్ అనుకోవడం హాస్యాస్పదం" అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ఎద్దేవా చేశాడు. ఇలాంటి నిర్ణయాలు బౌలింగ్ యూనిట్ మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని అశ్విన్ ఆవేదన వ్యక్తం చేశాడు.అనుభవం లేని బ్రిజేష్ శర్మకు 18వ, 20వ ఓవర్లు ఇవ్వడాన్ని కూడా అశ్విన్ తప్పుబట్టాడు. క్లిష్ట పరిస్థితుల్లో అంతర్జాతీయ అనుభవం ఉన్న జడేజాకు అవకాశం ఇచ్చి ఉంటే మ్యాచ్ ఫలితం రాజస్థాన్‌కు అనుకూలంగా ఉండేదని అభిప్రాయపడ్డాడు. "బ్యాటర్ల విషయంలో ఇలాంటి వివక్ష చూపిస్తారా ఫామ్‌లో లేకపోయినా కీలక బ్యాటర్లను బ్యాటింగ్‌కు పంపకుండా ఉంటారా మరి బౌలర్ల విషయంలోనే ఎందుకు ఈ నిబంధనలు" అని అశ్విన్ ఘాటుగా ప్రశ్నించాడు. రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా, ఆటగాళ్ల ప్రతిభ, అనుభవంపై నమ్మకం ఉంచాలని అశ్విన్ హితవు పలికాడు.

# విజయం సాధించాలనే ఉద్దేశంతోనే టీమ్ కాంబినేషన్‌ను మార్చాం



## ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా

ఎలాగైనా విజయం సాధించాలనే ఉద్దేశంతోనే టీమ్ కాంబినేషన్‌ను మార్చామని ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తెలిపాడు. డానిష్ మలేవార్, క్రిష్ భగత్ అరంగేట్రం చేస్తున్నారని తెలిపాడు. ఈ ఇద్దరి కోసం ర్యాన్ రికెల్టన్, ట్రెంట్ బౌల్ట్‌లపై వేటు వేసామని చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. తుది జట్టులో రెండు మార్పులు చేశామని టాస్ సందర్భంగా వెల్లడించిన హార్దిక్ పాండ్యా.. తమ జట్టు పుంజుకోవడానికి ఈ మ్యాచ్ చివరి అవకాశామని చెప్పాడు. 'టాస్ గెలిస్తే మేం కూడా బౌలింగ్ ఎంచుకోవాలని అనుకున్నాం. ఒక జట్టుగా పుంజుకోవడానికి ఇది మాకు చివరి మ్యాచ్. ముంబై ఇండియన్స్ సత్తా చూపించాలని, అందుకోసం ఎలా ఆడాలనే విషయాల గురించి మేం చర్చించుకున్నాం. అందరూ ఈ మ్యాచ్ కోసం ఆసక్తిగా ఉన్నారు. గతంలో ఇలాంటి విపత్కర పరిస్థితుల నుంచి మేం పుంజుకున్నాం. ఈ సారి కూడా గెలుపు బాట పట్టాలనే పట్టుదలతో ఉన్నాం. ఒకరికొకరు అండగా ఉంటూ ముందుకు సాగాలనుకుంటున్నాం. కష్టకాలం ఉండవచ్చు, కానీ ఒకరికొకరు తోడుగా ఉంటూ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. మేం జట్టుగా మెరుగపడాలి. మా ఓటములకు ఒకే ఒక కారణాన్ని నేను చెప్పలేను. మేం కలిసి గెలుస్తాం. కలిసి ఓడిపోతాం. కాబట్టి ఒక సమూహంగా మేం మెరుగుపడాలి. ఇదొక కొత్త రోజు.. సూర్యుడు మళ్ళీ ఉదయించాడు. మేము సానుకూల దృక్పథంతో ఉన్నాం. మా జట్టులో ఈరోజు ఇద్దరు ఆటగాళ్లు అరంగేట్రం చేస్తున్నారు. డానిష్ మలేవార్‌తో పాటు క్రిష్ భగత్ బరిలోకి దిగుతున్నారు. క్రిష్ భగత్ మాకు నెట్ బౌలర్‌గా సేవలందించాడు. అతని ప్రదర్శన మమ్మల్ని ఆకట్టుకుంది. మూడు రోజుల క్రితమే అతను ప్రధాన జట్టులోకి వచ్చాడు. జీవితం అంటే ఇదే. ఈ రోజు అతను తుది జట్టులో ఆడుతున్నాడు.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిచిన శుభ్‌మన్ గిల్.. బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. తుది జట్టులో ఎలాంటి మార్పులు లేకుండా విన్నింగ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగుతామని చెప్పాడు.

# ఆపద్బాంధవుడు చిరంజీవి..

## రెండు కుటుంబాలకు రూ. 20 లక్షల ఆర్థిక సాయం



మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన పెద్ద మనసు చాటుకున్నారు. వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ తను హీరోనే అని నిరూపించుకున్నారు. ఆపదలో ఉన్న ఇద్దరు సినీ కార్మికుల కుటుంబాలకు వారం వ్యవధిలోనే అండగా నిలిచారు. వారి వైద్య అవసరాల కోసం సుమారు రూ. 20 లక్షల భారీ ఆర్థిక సాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలబడటంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని ఈ ఘటనలు మరోసారి స్పష్టం చేశాయి.

వివరాల్లోకి వెళితే... సినీ పరిశ్రమలో మేకప్ ఆర్టిస్ట్‌గా పనిచేస్తున్న శివనాథ్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్సకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆయన పరిస్థితి తెలిసి చిరంజీవి వెంటనే స్పందించారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10.5 లక్షల మొత్తాన్ని అందజేసి ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. శివనాథ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే, తన వద్ద గతంలో మేనేజర్‌గా పనిచేసిన నరసయ్య భార్యకు అత్యవసరంగా బైపాస్ సర్జరీ చేయాల్సి వచ్చింది. ఈ విషయం తెలియగానే చిరంజీవి తక్షణమే స్పందించి రూ. 9.5 లక్షల ఆర్థిక సహాయం అందించారు. కేవలం డబ్బు ఇవ్వడమే కాకుండా, సర్జరీకి సంబంధించిన ఏర్పాట్లను కూడా స్వయంగా పర్యవేక్షించి ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచారు.

చిరంజీవి ఇలాంటి సేవలు చేయడం కొత్తేమీ కాదు. దశాబ్దాలుగా చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదానం, నేత్రదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ లక్షలాది మందికి సాయపడ్డారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో ఆక్సిజన్ బ్యాంకులు ఏర్పాటు చేసి వేలాది ప్రాణాలను కాపాడిన సంగతి తెలిసిందే. తన తోటి కళాకారులు, కార్మికులు కష్టాల్లో ఉంటే ఆయన చూపిస్తున్న చొరవ ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ విభూషణ్ పురస్కారానికి తన సేవా కార్యక్రమాలతో చిరంజీవి మరింత వన్నె తెస్తున్నారని అభిమానులు, సినీ ప్రముఖులు ప్రశంసిస్తున్నారు.

ఇక సినిమాల విషయానికొస్తే, ప్రస్తుతం ఆయన వశిష్ఠ దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'విశ్వంభర' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాతో పాటు దర్శకుడు బాబీతో మరో ప్రాజెక్ట్‌లో కూడా పనిచేయనున్నారు.




# రేసింగ్ ట్రాక్‌పై హీరో అజిత్ సత్తా..

## బెల్జియంలో రెండో స్థానంలో టీం!

ప్రముఖ సినీ నటుడు అజిత్ కుమార్ సహ యజమానిగా ఉన్న రేసింగ్ టీం అంతర్జాతీయ స్థాయిలో మరోసారి సత్తా చాటింది. బెల్జియంలోని ప్రఖ్యాత స్పే ఫ్రాంకోర్‌చాంప్స్ సర్క్యూట్‌లో జరిగిన మిచెలిన్ 12ఎ రేసులో 'అజిత్ కుమార్ రేసింగ్ బై రెడ్ యాంట్' టీం రెండో స్థానంలో నిలిచి పోడియంను కైవసం చేసుకుంది. ఈ విజయంతో భారత మోటార్‌స్పోర్ట్స్ అభిమానులు గర్వంతో ఉప్పొంగిపోతున్నారు.2025 మిచెలిన్ 24ఎ సిరీస్ యూరోపియన్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఈ పోటీ జరిగింది. ఏప్రిల్ 19, 20 తేదీల్లో రెండు భాగాలుగా నిర్వహించిన ఈ 12 గంటల ఎండ్యూరెన్స్ రేసులో అజిత్ టీం 992–ూవీ క్లాస్‌లో బరిలోకి దిగింది. అజిత్ కుమార్‌తో పాటు ఫ్రాన్స్‌కు చెందిన ఫాబియన్ ద్యూఫియక్స్, బెల్జియంకు చెందిన మాథ్యూ విన్సెంట్ ఆర్ డెట్రీ డ్రైవర్లుగా వ్యవహరించారు. వీరు నడిపిన ఙ901 పోర్షే 911 ుు3 కప్ (992) కారు రేసులో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది.

ఈ 2025 సీజన్‌లో అజిత్ రేసింగ్ టీం పోడియం ఫినిష్ సాధించడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇంతకుముందు దుబాయ్‌లో జరిగిన 24ఎ రేసులో, ఇటలీలోని ముగెల్లోలో జరిగిన 12ఎ రేసులోనూ మూడో స్థానంలో నిలిచింది. ఇప్పుడు బెల్జియంలో రెండో స్థానాన్ని సాధించి తమ నిలకడైన ప్రదర్శనను కొనసాగించింది.ఈ విజయంపై అజిత్ మేనేజర్ సురేష్ చంద్ర స్పందిస్తూ, "భారత మోటార్‌స్పోర్ట్స్‌కు ఇది గర్వకారణమైన క్షణం. ప్రతిష్టాత్మక స్పే సర్క్యూట్‌లో అజిత్, అతని బృందం అద్భుతమైనూ2 పోడియం ఫినిష్ సాధించారు. ప్రపంచ వేదికపై అభిరుచి, పట్టుదలకు ఇది నిదర్శనం" అని సోషల్

# వాట్ ఏ జర్నీ...

## పూరీ జగన్నాథ్ కెరీర్ పై విజయ్ సేతుపతి ట్వీట్

టాలీవుడ్ డైనమిక్, డ్యాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ భారత చలనచిత్ర పరిశ్రమలో 26 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన దర్శకత్వంలో 'స్లమ్‌డాగ్ – 33 టెంపుల్ రోడ్' చిత్రంలో నటిస్తున్న ప్రముఖ నటుడు విజయ్ సేతుపతి సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పూరీ జగన్నాథ్‌పై ప్రశంసలు కురిపిస్తూ విజయ్ సేతుపతి ఒక ప్రత్యేక పోస్ట్ పెట్టారు. "ఈ 26 ఏళ్ల ప్రయాణం ఒక మైలురాయి మాత్రమే కాదు.. ధైర్యం, నమ్మకం, నిర్భయ స్వరంతో నిర్మించిన ఒక గొప్ప లెగసీ. ఆయన స్ఫూర్తినిస్తూ, ఉత్తేజపరుస్తూ ఇండస్ట్రీని శాసిస్తున్నారు. పూరీ గారూ, మీతో కలిసి 'స్లమ్‌డాగ్' చిత్రానికి పనిచేయడం గొప్ప అనుభవం. నటులుగా మమ్మల్ని నమ్మి, మా కంఫర్ట్ జోన్‌ల నుంచి బయటకు నెట్టే దర్శకులు కావాలి. మీరు ఆ పనిని చాలా సులువుగా చేస్తారు. ఈ సినిమా మనందరికీ ప్రత్యేకంగా నిలిచిపోతుందని నమ్ముతున్నాను," అని పేర్కొన్నారు.పూరీ మరిన్ని విజయాలు సాధించి, ప్రభావవంతమైన కథలతో ప్రేక్షకులను అలరించాలని విజయ్ సేతుపతి ఆకాంక్షించారు. పూరీ కనెక్ట్స్ పతాకంపై ఛార్మి కౌర్‌తో కలిసి పూరీ జగన్నాథ్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో విజయ్ సేతుపతి, టబు, సంయుక్త, బ్రహ్మాజీ వంటి ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. 'స్లమ్‌డాగ్' చిత్ర బృందం కూడా పూరీకి శుభాకాంక్షలు తెలియజేసింది.





# నో కామెడీ.. ఓన్లీ సీరియస్.. రూట్ మార్చిన తరుణ్ భాస్కర్!

టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేకమైన శైలిని ఏర్పరుచుకున్న దర్శకుడు తరుణ్ భాస్కర్ ఇప్పుడు అనూహ్యమైన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు సరదాగా సాగే యూత్ ఫుల్ కామెడీ సినిమాలతో అలరించిన ఆయన, ఇకపై తన రూట్ మార్చబోతున్నారు. సందీప్ రెడ్డి వంగా లాంటి దర్శకుల స్ఫూర్తితో పక్కా సీరియస్ డ్రామాలు తీయాలని ఫిక్స్ అయ్యారు. ఈ మార్పు వెనుక ఉన్న అసలు కారణం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. కామెడీకి గుడ్ బై.. సీరియస్ డ్రామానే నా టార్గెట్:'పెళ్ళి చూపులు', 'ఈ నగరానికి ఏమైంది' వంటి సినిమాలతో యూత్ లో క్రేజ్ సంపాదించిన తరుణ్ భాస్కర్, ఇకపై తన కెరీర్‌లో కొత్త చాప్టర్ మొదలుపెట్టబోతున్నారు. ఇప్పటివరకు ఆయన చేసిన సినిమాల్లో కామెడీ పాళ్లు ఎక్కువ. కానీ, ఇకపై ఆ కామెడీని పక్కన పెట్టి 'సందీప్ రెడ్డి వంగా', 'ఆదిత్య ధర్' వంటి దర్శకుల శైలిలో పవర్‌ఫుల్ అండ్ సీరియస్ డ్రామాలను తెరకెక్కించాలనుకుంటున్నారు. కేవలం వినోదం కోసమే కాకుండా, ప్రేక్షకుల గుండెల్లో బలంగా నాటుకుపోయే కథల వైపు ఆయన అడుగులు వేస్తున్నారు. అర్జున్ రెడ్డి లాంటి రా అండ్ రస్టిక్ సినిమాలు తనపై గట్టి ప్రభావం చూపాయని తరుణ్ స్వయంగా వెల్లడించారు. ూశ్రీంశీ =ముు – రాజమౌళిని చూసి ఆశ్చర్యపోతున్న టీం కమిట్ అయిన సినిమాలు పూర్తి కాగానే కొత్త అవతారం: ప్రస్తుతం తరుణ్ భాస్కర్ చేతిలో కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి. ఇవి పూర్తి కావడానికి దాదాపు రెండేళ్ల సమయం పడుతుందని ఆయన అంచనా వేస్తున్నారు. అయితే, ఒకసారి ఈ బాధ్యతలు తీరగానే, తన పంథాను పూర్తిగా మార్చేస్తానని స్పష్టం చేశారు. ఈ గ్యాప్‌లో ఆయన నటుడిగా కూడా బిజీగా ఉన్నారు. మే 1న విడుదల కాబోతున్న 'గాయపడ్డ సింహం' చిత్రంలో ఆయన హీరోగా నటించారు. ఇక ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగానే తన మనసులోని మాటను బయటపెట్టారు. ఇప్పటివరకు చూసిన తరుణ్ భాస్కర్ వేరు, ఇకపై చూడబోయే వెర్షన్ వేరనే సంకేతాన్ని ఆయన క్లియర్ గా ఇచ్చేశారు.




# ఇద్దరి భామల నయా స్ట్రాటజీ!

హీరోయిన్ల పాత్రల్లో ఎన్నో రకాల మార్పులు చోటుచుసుకుంటున్నాయి. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ అంటే కేవలం పెద్ద సినిమాల్లో గ్లామర్ కోసమో? పాటల కోసమో? అనే భావన ఉండేది. కానీ దీపికా పదుకోణే, రష్మికా మందన్నా వంటి అగ్ర కథానాయికలు ఆ మూస పద్ధతిని తాజాగా చెరిపేస్తున్నట్లే కనిపిస్తుంది. కెరీర్ ప్లానింగ్‌లో భారీ కమర్షియల్ చిత్రా లతో పాటు కంటెంట్ ఉన్న చిన్న సినిమాలను , నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ సరికొత్త వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. దీపికా పదుకోణే కెరీర్‌ను గమనిస్తే కమర్శియల్ పాత్రలకు పూర్తిగా దూరం కాకుండా తెలివైన ఆట ఆడుతోంది.ఓవైపు ఆ తరహా పాత్రలకు కమిట్ అవుతూనే? మరోవైపు –గెహ్రాయియాన్–, –పద్మావత్– వంటి ప్రయోగాత్మక చిత్రాల్లోనూ సత్తా చాటిన సంగతి తెలిసిందే. స్టార్ హీరోల సరసనే కాకుండా? కథను మలుపు తిప్పే బలమైన పాత్రల కోసం దీపిక ఫోకస్ చేసి పని చేస్తోంది. ఇది అమ్మడి మార్కెట్ విలువను పెంచడమే కాదు. నటిగా ఆమెలోని విలక్షణతను ప్రపంచానికి చాటి చెబుతోంది. టాలీవుడ్ సంచలనం రష్మిక మందన్నా? కూడా ఇదే బాటలో నడుస్తోంది.

–పుష్ప– వంటి కమర్షియల్ సక్సెస్‌ల తర్వాత ఆమె కేవలం భారీ చిత్రాలకే పరిమితం కాకుండా? –మైసా– వంటి యాక్షన్ ఓరియెంటెడ్ రోల్స్ , చిన్న సినిమాల్లోనూ నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలకు కమిట్ అవుతోంది.

గ్లామర్ కంటే పర్ఫార్మెన్స్‌కే ఎక్కువ మార్కులు పడతాయని గ్రహించిన రష్మిక విభిన్నమైన జోనర్లను ప్రయత్నిస్తోంది. అలా అమ్మడు తన ఇమేజ్‌ను మార్చుకుంటోంది. ఈ నేపథ్యంలో రష్మికకు అన్ని భాషల ప్రేక్షకులలో ఆదరణ పెరుగుతోంది. ఈ నయా స్ట్రాటజీ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం లాంగ్ కెరీర్. గ్లామర్ అనేది ఒక వయసు వరకే పరిమితం. కానీ నటన అనేది దశాబ్దాల పాటు గుర్తింపును ఇస్తుందని నేటి తరం హీరోయిన్లు నమ్ముతున్నారు. చిన్న సినిమాల్లో నటించడం వల్ల నటిగా వారి ప్రతిభకు పదును పెట్టడమే కాదు. కొత్త దర్శకులకు అండగా నిలిచినట్లు అవుతుంది. దీంతో పరిశ్రమలో వారి గౌరవం పెరుగుతుంది. అలాగే ఓటీటీ విప్లవం కూడా హీరోయిన్ల ఆలోచనా విధానంలో మార్పు తెచ్చిందన్నది కాదనలేని నిజం. పెద్ద సినిమాల్లో అతిథి పాత్రల కంటే? చిన్న సినిమాల్లో , వెబ్ సిరీస్‌లలో లీడ్ రోల్స్ వచ్చే గుర్తింపుతో మంచి అవకాశాలు ఒడిసి పట్టుకుంటున్నారు. బాక్సాఫీస్ లెక్కల కంటే ప్రేక్షకులు కంటెంట్‌కే పట్టం కడుతున్నారు. అందుకే స్టార్ హోదా ఉన్నా? రిస్క్ తీసుకొని విభిన్నమైన కథలను ఎంచుకోవడం హీరోయిన్ల ధైర్యానికి – దూరదృష్టికి నిదర్శనం. దీపికా పదుకొణే, రష్మికా మందన్నా? వంటి భామలు సృష్టిస్తోన్న ఈ ట్రెండ్ రాబోయే తరం హీరోయిన్లకు దిక్సూ చిలా మారుతోంది. గ్లామర్ అనేది అలంకారం మాత్రమేనని అసలైన బలం నటనలోనే ఉందని ఈ భామలు నిరూపిస్తున్నారు.



Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com